VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

విశాలాంధ్ర

సంపుటి 12 | విజయవాడ • 6 మార్చి 1963 • బుధవారం | సంచిక 326

4 పేజీలు 7 నయాపైసలు రిజిస ్టర్డు నెం. 203 A

రవి ఆర్టు థియేటర్సు సమర్పించే
పాపంపండింది
7-3-63 బాపట్లా
8-3-63 టంగుటూరు
9 3 63 చిలకలూరిపేట
10 3 63 నరసరావుపేట
త్వరలో : ఆనకాపల్లి
రక్తకన్నీరు
6-3-68 విట్టలవానిపాలెం
తేదీకై నిరీక్షించండి:
బెక్కల్లి, పాలకొండ, పార్వతీపురం, చీపురుపల్లి
వివరములకు.
రవి ఆర్టు థియేటర్స్, 88/2, గోపాలరెడ్డిరోడ్, విజయవాడ-2

గుణము పొదుపు
లక్షలాదులు సుపయోగించు
సాధారణము పాకెట్టు
సంజీవ్ గూడు పంధాపాదే
సమ్మతమైన ఆయుర్వేద విధానములు
ఆత్మబలం నరముల బలహీనతకు
జీవనశక్తి ఆరోగ్యమును వృద్ధిపరచును
పురుషులకు తైలము
మా స్టాకిస్టులుగా వుండుటకు మీ కిష్టమేనా?

పన్నులభారంవల్ల ప్రజల్లో కలిగే నిస్పృహ శత్రువు కంటే హానికరం

శాసనమండలిలో బడ్జెట్ పై చర్చను ప్రారంభిస్తూ ప్రతిపక్షనాయకుడు శ్రీ మగ్దుం విమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 5

మనరక్షణ శక్తిని, మన ఆర్థిక వ్యవస్థను ఎంతో పటిష్టం చేసుకోవలసిన సమయంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలు ముఖ్యంగా పన్నుల విధానాలు ప్రజలలో ఉత్సాహం కల్గించడం పోయి, వారిలో నిస్పృహను, అసంతృప్తిని కలిస్తున్నాయనీ, ఇటువంటి నిస్పృహ, శత్రువుకంటే హానికరమైనదని నేడు శాసన మండలిలో బడ్జెట్ పై చర్చను ప్రారంభిస్తూ ప్రతిపక్ష నాయకుడు శ్రీ మగ్దుం మొహియుద్దీన్ అన్నారు.

దేశరక్షణ పిలుపు ఎవరైతే అత్యుత్సాహంతో అందుకున్నారో వారి మీదనే రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలు కొత్తగా విధించిన పన్నుల భారం పడిందని శ్రీ మగ్దుం అన్నారు. ఏ ధనాఢ్యవర్గాలైతే దేశస్వాతంత్ర్య ఫలితాలను పొందుతున్నారో, జాతీయ సంపదను, జాతీయాదాయాన్ని కాజేస్తున్నారో వారి మీద పన్నులభారం విధించకుండా, ఎవరైతే ఈ జాతీయ సంపదను ఉత్పత్తి చేస్తున్నారో, ఎవరి జీవనప్రమాణం అతిహీనంగా ఉందో వారి మీదనే ఈ భారాన్ని విధిస్తున్నారని ఆయన అన్నారు.

ఒక వైపున సామాన్య ప్రజలపై పన్నులు విధించుతూ, మరోవైపు వారి దేశభక్తికి విజ్ఞప్తి చేయడంవలన ఏమీ ప్రయోజనంలేదనీ, దేశభక్తి కార్మికులకు, కష్టజీవులకు, మధ్యతరగతి ప్రజలకు మాత్రమేనా? అని శ్రీ మగ్దుం ప్రశ్నించారు. దేశభక్తి గురించి ఉపన్యాసాలు ఉద్ఘాటనలు చేసేవారి దేశభక్తి, జాతీయ అత్యవసర పరిస్థితుల్లో బట్టబయలైందని అన్నారు.

శ్రీ మగ్దుం హైదరాబాద్ నగరంలో రక్షణనిధి వసూళ్ళపద్ధతి తెచ్చినప్పుడు ముఖ్యమంత్రి లంగ చేసుకొనిఉద్దేశంగా మాట్లాడారు యిద్దరికీ కొంతవ్యావాదం జరిగింది. (వేళ యివ్వబడింది)

శ్రీ మగ్దుం హైదరాబాద్ నగరంలో సామాన్యప్రజలు ఎంతో ఉత్సాహంతో రక్షణ నిధికి విరాళాలు యిచ్చారనీ కాని ఆ తరువాత నిధి వసూళ్ళలో ప్రభుత్వం అవలంబించిన విధానాలు చాలా ఆందోళనకరంగానూ, విపరీతంగానూ ఉన్నాయని అన్నారు. ఇంకా ఇలా అన్నారు:

ప్రత్యామ్నాయ మార్గాలు

"దేశ రక్షణనిధికి శాసనసభ డబ్బు సేకరించడానికి జమీందార్లకీచ్చే సబ్సిడీలను రద్దుచేయండి. నైజాం నవాబులాంటి వారికిచ్చే భరణాలను తాత్కాలికంగా నిలుపు చేయండి, మద్యనిషేధాన్ని రద్దు చేయండి. ఈ మూడు సంస్థానాధిపతులు దిగ్గర వ్యాపారస్తులగద్దనూ, విదేశ ద్రవ్యాన్ని స్వాధీనపరచుకోండి. కడకు బ్రిటన్‌లో వున్న కన్సర్వేటివ్ ప్రభుత్వం కూడా రాండర ప్రపంచయుద్ధకాలంలో విదేశద్రవ్యాన్ని స్వాధీనపరచుకుంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించిన పన్నుల ఫలితంగా ప్రతి కుటుంబ బడ్జెట్ తారుమారు అవుతూంది. జీవితా

(మిగతా 2 వ పేజీలో)

జాతీయాదాయాన్ని చేజిక్కించుకుంటున్న వర్గాలను వదలి ప్రజాసామాన్యంపై భారం మోపడం తగదని హెచ్చరిక

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశం ప్రారంభం

హైదరాబాద్, మార్చి 5

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశం హైదరాబాద్ కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో నిన్న ప్రారంభమయింది. ఈ సమావేశం శనివారం వరకు జరుగుతుంది.

శ్రీ కె. గోవిందరావు, శ్రీ బి. కె. ఆదివారాయణరెడ్డి, శ్రీ బి. వెంకటేశ్వరరావు గారలు అధ్యక్షవర్గంగా ఎన్నుకోబడ్డారు.

కాంబోడియా మంత్రివర్గ సంక్షోభం

పొనోమ్‌పెన్, మార్చి 4

క్రొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా తాను అతివాదరాజకీయ నాయకులందరికీ కోరానని, కాని వారందరూ నిరాకరించారనీ, కాంబోడియా రాజ్యాధిపతి సిహనోక్ విలేకరులకు తెలిపారు. తాను కొత్త ఎన్నికలు జరుపుతానని, ఎన్నికల అనంతరం తాను రాజ్యాధిపత్యానికి రాజీనామా ఇస్తానని ఆయన తెలిపారు.

చైనా-పాక్ సరిహద్దు సంధిపై నెహ్రూ వ్యాఖ్య

పాక్ మ్యాపులను బట్టే 13 వేల చ.మైళ్ల మేర చైనాకు దఖలైందని వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 5

పాకిస్తాన్ మ్యాపుల ప్రకారం మనం చూసినటయితే ఇటీవల చైనాతో తాను చేసుకొన్న సరిహద్దు ఒడంబడికద్వారా పదమూడు వేల చదరపుమైళ్ళకు పైగా పాకిస్తాన్ చైనాకు దఖలుపరచిందని నేడు లోకసభలో ప్రధాని నెహ్రూ తెలియజేశారు.

శ్రీ హేంబాబువా, వివిధ పార్టీలకు చెందిన మరొక పండ్రెండుమంది ఇటీవల వెకింగ్‌లో పాకిస్తాన్ - చైనా సరిహద్దుపై జరిగిన ఒడంబడికపై ప్రభుత్వ దృష్టికి తీసుకొనివచ్చే ప్రతిపాదన ద్వారా అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ నెహ్రూ పైవిధంగా చెప్పారు.

పాకిస్తాన్ జాతీయ శాసనసభ తమ సరిహద్దు ఒడంబడికను ధృవపరచవలసిన అవసరం లేదనే విషయం ఇందులో గమనించదగిన విషయమని శ్రీ నెహ్రూ అన్నారు. అంటే, ఈ ఒడంబడికలోని అంశాలపై పాకిస్తాన్‌లో పత్రికలకు, ప్రజలకు అభిప్రాయం తెలియచ్చే అవకాశం వుండదన్న మాట.

ఈ ఒడంబడికకు వ్యతిరేకంగా చైనా ప్రభుత్వానికి భారత ప్రభుత్వం తన అసమ్మతిని తెలియజేసిందని ప్రధాన మంత్రి చెప్పారు.

ఈ ఒడంబడికపై సంతకాలు పెట్టడంపట్ల పాకిస్తాన్ ప్రభుత్వానికి కూడా నిరసన తెలిపామని అన్నారు.

సరిహద్దుసమస్యపై మాత్రప్రాయంగా ఉన్నదేశాలకు ఒడంబడిక తరదిరిందని గత డిసెంబరు 26 వ తేదీన సంయుక్త ప్రకటన చేయడం, ఇప్పుడుఒడంబడికపై సంతకాలు పెట్టడం-ఇవి జరిగిన సమయం దృష్ట్యా-కాస్త్రరుపైభారత-పాకిస్తాన్ సంభాషణలకుఅంతరాయం కలిగించేవుద్దేశంతో జరిగినప్పటికీ కలకత్తాలో పాకిస్తాన్‌తో సంభాషణలను కొనసాగించడానికి భారత ప్రభుత్వం నిర్ణయించినదని ప్రధాని నెహ్రూ తెలియజేశారు.

కాశ్మీర్ తగాదా విషయంలో తానెప్పుడూ జోక్యం కలిగించుకోలేదనీ చైనా చెయ్యబోయేది ఈసరిహద్దుపనుస్థాపరిష్కారం వలన చైనా - పాకిస్తాన్ ప్రజలమధ్య స్నేహం పెంపొందిందనీ, ప్రపంచ శాంతికి సహాయపడిందనీ కూడా అంటున్నాడు. కాని ఈ చర్య ద్వారా భారత - పాకిస్తాన్‌ల సంబంధాల్లో చైనా ప్రత్యక్షంగా జోక్యం కల్పించుకొన్నదని శ్రీ నెహ్రూ అన్నారు.

ఈ విధంగా చైనా తన విస్తరణ విధానాన్ని ఇంకా ముందుకు తీసుకొనిపోతోందనీ చైనా కాళ్ళకు పై భారత - పాకిస్తాన్‌లకుగల విభేదాలను బాగా వినియోగించుకుంటున్నదని శ్రీ నెహ్రూ తెలిపారు.

ఫ్రెంచికుట్రదారులకు మరణశిక్ష

పారిస్, మార్చి 4

ఇటీవల డిగోల్‌ని హత్య చేయడానికి కుట్రపన్నిన పందర్భంలో అరెస్టయిన జీన్ మేరీ బాస్టీడ్, మరి ముగ్గురికి సైనికకోర్టు వేసు మరణశిక్ష విధించింది. జీన్ మేరీతప్ప తక్కిన ముగ్గురూ పరారీలో ఉన్నారు. వీరికందరికీ దీర్ఘకాల కఠినశిక్షలు పడ్డాయి. ఆగస్టు 23వ తేదీన డిగోల్ కారుపై జరుగుతుపాకులు పేల్చిన పందర్భంలో అరెస్టయిన మాజీ లెఫ్టినెంట్ ఆలన్ బోగ్రెనికి కూడా మరణశిక్ష విధించారు.

నిజం చెప్పినందుకు ముఖ్యమంత్రి నిష్ఠూరం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 5

జాతీయ అత్యవసర పరిస్థితి ఏర్పడగానే రక్షణనిధికి ప్రజలు ఉత్సాహంగా విరాళాలు యివ్వడానికి ముందుకు వచ్చారు. కాని ఆ తరువాత ప్రభుత్వం నిర్బంధవిధానం అవలంబించింది వారిలో ఆ ఉత్సాహాన్ని చెడగొట్టడమే కాక, ప్రజలలో ఎంతో విముఖభావాన్ని తెచ్చిన ఉదంతాలను శాసనమండలిలో ప్రతిపక్షనాయకుడు శ్రీ మగ్దుం మొహియుద్దీన్ నేడు తెలియజేశారు. ఈ నిజనిదర్శనాలను చెప్పినందుకు ముఖ్యమంత్రి నిష్ఠూరంగా మాట్లాడడమే కాక కొంత ఆవేశానికి లోనయ్యారు.

శ్రీ మగ్దుం హైదరాబాద్‌లో తన స్వీయానుభవాన్ని తెలుపుతూ ఇలా అన్నారు:

"హైదరాబాద్‌లో ఒక ప్రాంతంలో రక్షణనిధి వసూళ్ళకు మండల కాంగ్రెస్ అధ్యక్షునితో బాటు అక్కడ రక్షణ కమిటీ సభ్యులు, ఒక పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు, సేల్సుటాక్సు ఆఫీసరు, ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్ లేదా ఆఫీసరు- వారికంటేవిధివసూళ్ళకు బయలుదేరారు. ఒక్క జయిలర్ మాత్రమే ఈ జట్టులో తక్కువ అయ్యాడు. (సభలో ఒక్కసారి పెట్టున అందరూ నవ్వులు)

ముఖ్యమంత్రి: "కమ్యూనిస్టులకూడా తక్కువయ్యారు"

మగ్దుం: అవును, మేము అక్కడలేము మేము వేరేచోట్ల ఉన్నాం. కార్మికులనుండి లక్షలాది రూపాయలు రక్షణనిధి వసూళ్ళలో ఉన్నాం.

ముఖ్యమంత్రి: ఆహా! మేము మాట్లాడేశాం. మీరు ఎన్నో వసూలు చేస్తున్నారో!

మగ్దుం: అట్లాగా! మీరు ఏమి చేసినా మాకు తెలియదుగాని ప్రజలు మాత్రం చూస్తూనే ఉన్నారు మేము ఏమి ఏస్తున్నామో!

ముఖ్యమంత్రి: కమ్యూనిస్టుపార్టీవారు వసూలుచేసిన విరాళాలేమిటో ఖచ్చితంగా అంకెలు చెబితే బాగుంటుంది.

మగ్దుం: ఈ చర్చ సందర్భంలో ముఖ్యమంత్రి కమ్యూనిస్టులనీ, కమ్యూనిస్టేతరులనీ, ఈ వ్యవహారం ఎందుకు తీసుకురావాలో అర్థం కావడంలేదు.

ముఖ్యమంత్రి: ఎందుకంటే, మీరు అవసరంగా తెయిలర్ సంగతి ఎత్తారు కనుక, మేము కమ్యూనిస్టుల సంగతి ఎత్తి యిద్దరికీ సమం చేశాను.

మగ్దుం: తెయిలర్, మా కమ్యూనిస్టులు ఇప్పుడు జెయిల్లో సమంగానే వున్నారు మీ ప్రభుత్వ పుణ్యమా అని! ఇప్పుడు మీరు కేవలం యిద్దరినీ ఒకే గాటకట్టి మాట్లాడవలసిన పనేమీ లేదు.

ఈ వాగ్వివాదం తరువాత శ్రీ మగ్దుం రక్షణనిధికి డబ్బు సమకూర్చే ప్రత్యామ్నాయ మార్గాలను తెలిపారు.

కర్నల్ భట్టాచార్య విడుదల సమస్య

లోకసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, మార్చి 4

తనకు విడుదల చేయాలని పెట్టుకున్న రిట్ పిటిషన్‌ను ధర్మాసనం కొట్టివేయడంతో కర్నల్ భట్టాచార్య సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోవచ్చునని లోకసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా విదేశాంగ వ్యవహారాల డిప్యూటీ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ తెలియజేశారు.

భట్టాచార్య విడుదలకోసం తీసుకోవలసిన లీగల్, రాజ్యాంగ చర్యలన్నీ ఇప్పుడుపూర్తిఅయిపోయినాయి గాబట్టి పాకిస్తాన్ ప్రభుత్వంతో ఈ విషయాన్ని మాట్లాడటానికి భారత ప్రభుత్వం పూనుకొంటుందా? అని శ్రీ పి. ఆర్. చక్రపాణి అడిగారు.

తన విడుదలకోసం భట్టాచార్య యింకా తీసుకోవలసిన మిగతా చర్యలు ఎమైనా వున్నాయా అని శ్రీ డి. పి. కర్మ ప్రశ్నించగా పైవిధంగా మంత్రి చెప్పారు.

పట్టుదలగా పనిచేయండి
జాతీయ సామర్థ్యం వృద్ధిచేయండి

అదనపు భూమి శిస్తు చట్టం వల్ల రైతాంగానికి అధికంగా ఇబ్బందులు

రెవెన్యూపద్దుపై చర్చలో అన్నిపార్టీల సభ్యుల తీవ్ర విమర్శ

హైదరాబాద్, మార్చి 5

అదనపు భూమిశిస్తు చట్టాన్ని సవరించినప్పటికీ, రైతులకు-ప్రత్యేకించి కౌలువ చివరి భూములు, చవిటిభూములు గల రైతులకు విపరీతమైన బాధ కలుగుతున్నదని, అందుకు ప్రధానంగా నీటి పారుదల వనరులఅక్రమ వరీకరణమే కారణమని నేడుప్రదేశ్ శాసనసభలో అన్ని పార్టీలకు చెందిన సభ్యులు రెవిన్యూడిమాండుపై ప్రసంగిస్తూ విమర్శించారు.

ప్రస్తుతం అమల్లోవున్న ఆయకట్టును బట్టి ఈ వర్గీకరణ జరపాలిగాని రెవెన్యూ రికార్డులలో ఉన్నదాన్నిబట్టి జరపకూడదని సభ్యులు డిమాండు చేశారు.

బంజరు భూములను పేదవారికి పంపకంచేసే కార్యక్రమాన్ని అత్యావసర పరిస్థితి పాకుతో ఆపివేయరాదని ప్రతిపక్షసభ్యులు తీవ్రంగా విమర్శించారు. పైన పేర్కొన్నట్టి పంచదలచిన లక్ష ఎకరాలు పోను, పేదవారికి పంచడానికి ఇంకా తగినంత భూమి ఉంటుందని, పైన పేర్కొన్నట్టి పేద జనాభాగానికి కార్యక్రమం పెంచవద్దని కూడా నొక్కి వక్కాణించారు.

శ్రీ విశ్వేశ్వరరావు విమర్శ

ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు రెవిన్యూ డిమాండుపై చర్చ సందర్భమిస్తూ రాష్ట్రంలో భూమి శిస్తు చాలా హెచ్చుగా విధించబడిందని అది ప్రస్తుతం పరాకాష్ఠ దశకు చేరుకొన్నదని నొక్కి వక్కాణించారు. ఇతర రాష్ట్రాలన్నిటికంటె మన రాష్ట్రంలో భూమి శిస్తు ద్వారా వచ్చే ఆదాయం చాలా ఎక్కువని ఆయన అంశాలతోసహా పేర్కొన్నారు. వ్యవసాయదారులపై అలాంటిపరిస్థితిలో పన్నుభారం మోపి, అతనికి కావలసిన సదుపాయాలు, సౌకర్యాలు కలగజేసే విషయంలో ప్రభుత్వం పట్టించుకోనటం లేదని చెప్పారు. రైతు పండించిన పంటకు ధర విషయంలో గ్యారంటీ లేదనీ, వస్తువుల ఎగుమతికి బాగా నష్టకోరత ఉన్నదనీ అన్నారు.

అంతేగాక ఎరువుల కొరతవల్ల, వరదలు, పంటతెగుళ్ళవల్లా ఎకరా పంట రాలుబడి పడిపోతున్నదని, అంచేత ఈ లోపాలన్ని సవరించుకోవాలని ఆయన హెచ్చరించారు. ఈ అధిక పన్నుల భారంతోపాటు రక్షణ నిధి, శిస్తు బకాయిల వసూళ్ళు మొదలైన వన్ని రైతాంగాన్ని మరీ తుంగదీస్తున్నాయి. అంచేత రైతాంగం నిరాశ, నిస్పృహ, నిస్సహాయ స్థితికిలోనై పరిపాలన, గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలపట్ల మొరం మొత్తిపట్టిన్నారని శ్రీ విశ్వేశ్వరరావు పేర్కొన్నారు.

రాయలసీమకుచెందిన సభ్యులు ప్రసంగిస్తూ, రాయలసీమలోని శాశ్వత కరువు ప్రాంతాలకు కరువు రక్షణ పథకాలు విముక్తిగాని, ఈ సమస్యకు పరిష్కార మార్గంగాని ఉన్నట్టు కన్పించడం లేదని విమర్శించారు. ఈ యేడు వర్షాల పరిస్థితి కొంత మెరుగ్గా వున్నా, పంటలుకొంత బాగా పండినా కూడా ఈ యేడు గత మూడేండ్ల శిస్తు బకాయిలు, తిరిగి అప్పులు వసూలుచేస్తున్నందువల్ల రైతుకుటుంబపోషణకు ఏమీ మిగలటంలేదని, రైతుతాను శ్రమపడి పండించినపంటవల్ల ఎలాంటిలాభం పొందలేక పోతున్నాడని వారన్నారు. అందుచేత శిస్తుబకాయిలను రద్దుచేయాలని వారుకోరారు.

కాకులను కొట్టి గద్దలకు వేసే ప్రభుత్వ పన్నుల విధానం

బడ్జెట్‌పై ప్రసంగిస్తూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె. రాఘవులు తీవ్ర విమర్శ

హైదరాబాద్, మార్చి 5

ఈ బడ్జెట్ చాలా లోపభూయిష్టంగా వున్నదనీ, చేయవలసిన వారిమీద పన్నులు చేయడంలేదనీ,



చేయకూడనివారిమీద విపరీతంగా పన్నులు వేస్తున్నారనీ నేడు ప్రదేశ్ శాసనసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె. రాఘవులు బడ్జెట్‌పై తొలిసారి ప్రసంగిస్తూ విమర్శించారు. భూమిపై వేసినఅదనపుశిస్తుకు తోడు, రక్షణనిధి వసూళ్ళుకూడా వచ్చిపడ్డాయని, అందువల్ల పేద ప్రజానీకం బాధలతో కుంగిపోతున్నారని ఆయన చెప్పారు.

ఆయన ఇటీవల జనగాం రిజర్వ్ నియోజక వర్గంనుంచి తిరిగి జరిపిన వోట్ల లెక్కింపులో ఎన్నికైన విషయం పాఠకులకు తెలిసిందే.

శ్రీ రాఘవులు ఇంకా ఇలా అన్నారు:

నైజాం నవాబు ప్రపంచంలోగల భాగ్యవంతులలో ఒకడనే విషయం జగమెరిగిన సత్యం. ఆయన మహారాజు అయినా ఆయన్ను పన్నులనుంచి మినహాయించారు. ఆయనభవనాలపైనా, కారులపైనా ఏ పన్నూ లేదు. ఇదంతా చూస్తే ప్రభుత్వం వారి పన్నుల విధానం "కాకుల్ని కొట్టి గద్దలకు వేస్తున్నట్లు"గా ఉన్నది. "బావుల్ని తవ్వుతోడానికి రైతు

(మిగతా 2 వ పేజీలో)

(ఊరుపేరు ఆవశ్యకం)
పొగత్రాగేవారి సందేహము!
అన్ని సమయాలందునూ మీరు నిరాటంకంగా దూమపానం చేయుటకు వీలుండదు ఉదాహరణకు, రోగి గదిలో రోగవిముక్తుడై కోలుకుంటున్న రోగి దూమపానం చేయుచుండేటప్పుడు మీరు నిరాటంకంగా దూమపానం చేయవచ్చును, ఆధ్యాత్మికమైనవి, కర్మక్రియలు యదా విధిగా జరిపేసమయాలందు దూమపాన నిషేధం అత్యుత్తమం.
ధూమపానమునకు, బహుకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి
పనామా:
Panama 20 CIGARETTES
మీ జీవితం దమ్ము వరకూ మంచిది
ప్రత్యేక సంప్రదాయ కర్మాగారం.
గోకుల్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
కొండాపురం 66.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ
Green Advtg.



విశాలాంధ్ర

అక్రమ నిర్బంధం

కమ్యూనిస్టు డిటెన్యూలు నేటికీ దేశం మొత్తంమీద 700 మందికి పైగా నిర్బంధంలో ఉన్నారు. ఆంధ్రలో 24 మంది జైళ్ళలో ఉన్నారు.

డిటెన్యూల కేసులను పునః పరిశీలించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదేనని కేంద్ర ప్రభుత్వం పదేపదే ప్రకటిస్తున్నది. కేంద్ర హోం మంత్రి శ్రీ శాస్త్రి ఇటీవల జరిగిన ముఖ్య మంత్రుల సమావేశంలో ఇదే విషయాన్ని పునరుద్ఘాటించినట్లు తెలుస్తున్నది కాని ఈ నాటికీ ఆంధ్రపదేశ్ ప్రభుత్వం మాత్రం ఈ సమస్యపై ఎట్టి చర్యా తీసుకోలేదు.

దేశవ్యాపితంగా కమ్యూనిస్టులను నిర్బంధించటంలోనే ప్రభుత్వం పెద పారపాటుచేసింది. దేశరక్షణ చట్టం కలిగించిన అధికారాలను ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదనటానికి ఇదొక నిదర్శనం.

చైనా భారతదేశంపై జరిపిన దురాక్రమణను భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి సంబరు సమావేశంలోనే నిర్ద్వంద్వంగా ఖండించింది. దేశవ్యాపితంగా కమ్యూనిస్టులు, వారి అధ్వర్యానగల ప్రజా సంఘాలు దేశరక్షణ కృషిలో పాల్గొంటున్నారు.

నెహ్రూ ప్రభుత్వ తటస్థవిధానం అతి ప్రమాదకరమైన అగ్నిపరీక్షకు గురి అయిన ఈ కాలంలో, ప్రధాని నెహ్రూ తటస్థ వైదేశిక నీతిని పూర్తిగా బలపరుస్తూ, ప్రజలను సమీకరించినపార్టీ కమ్యూనిస్టుపార్టీ ఒక్కటే. అట్టి కమ్యూనిస్టుపార్టికి చెందిన వాయకులను ప్రభుత్వం నిర్బంధించటమూ తటస్థవిధానాన్ని ప్రభుత్వం వదలుకోవాలని వత్తిడి చేస్తున్న అభివృద్ధి నిరోధక పార్టీలకు, శక్తులకు పూర్తిస్వేచ్ఛ నివ్వడమూ విచిత్రం.

కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి ఒక తీర్మానం చేసిన పిమ్మట ఆ తీర్మానాన్ని అమలు జరిపే అవకాశమే ఇవ్వక, నిరాధారమైన ఆరోపణల ప్రాతిపదికపై కమ్యూనిస్టు నాయకులను వెలల తరబడి నిర్బంధంలో ఉంచడం పూర్తిగా అక్రమం.

ఆంధ్రలోని కమ్యూనిస్టు డిటెన్యూలందరిని విడుదల చేయవలసిందిగా, రాయబార పరాలు పెక్కుపార్లు ముఖ్యమంత్రిని కలుసుకొని విజ్ఞప్తిచేశాయి రాష్ట్రంలోని పంచాయతీసమితి అధ్యక్షులు, తదితరులు ఇదే సమస్యపై ప్రభుత్వానికి మహజర్లు పంపారు. ప్రతి పందర్భంలోనూ 'పరిశీలిస్తున్నాము' అని చెప్పటం మినహా ప్రభుత్వం ఎట్టి చర్యా తీసుకోవటం లేదు

ఈ జాప్యాన్ని తీవ్రంగా విరసిస్తున్నాము

రక్షణకృషికికమ్యూనిస్టులుఆటంకాలు కల్పిస్తున్నారంటూ కొన్ని పరాలు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. ఈ ఆరోపణలను శాసనసభలో ప్రతిపక్షనాయకురాలు శ్రీమతి కమలాదేవిగారు నిశితంగా ఖండించారు.

రక్షణకృషిని కమ్యూనిస్టుపార్టీ పూర్తిగా బలపరుస్తున్నది. కాగా రక్షణనిధికి నిర్బంధ వసూళ్ళు చేయాటాన్ని మాత్రం వ్యతిరేకిస్తున్నది. రాష్ట్రంలో పెక్కుచోట్ల ఇలాంటి నిర్బంధాలు జరుగుతున్నట్లు ఇటీవల బాహాటంగానే వెల్లడయ్యాయి

ఈ రకమైన నిర్బంధ వసూళ్లు కూడదని ప్రధానినెహ్రూ ఇటీవలనే మరొకసారి పునరుద్ఘాటించిన విషయం గమనార్హం. ప్రజలలో దేశభక్తిని పురికొల్పటానికి బదులు, నిర్బంధంగా నిధివసూళ్లుచేసే అధికారులు ఎందుకూ పనికిరానివారని కూడా నెహ్రూ ఖండించారు.

కనుక రక్షణనిధి వసూళ్ళలో నిర్బంధం కూడదని కమ్యూనిస్టుపార్టీ చేస్తున్న ఆందోళన పూర్తిగా సరియైనది, సమంజసమైనదీ కూడా.

నిరాధారమైన అనుమానాలు ఆరోపణలు మినహా కమ్యూనిస్టు నాయకుల నిర్బంధానికి మరొక కారణమే లేదు.

కనుక జైలులో ఉన్న కమ్యూనిస్టు డిటెన్యూలందరినీ వెన్వెంటనే విడుదల చేయవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము

మద్రాసుకు నీరు యివ్వడానికి ప్రభుత్వ అంగీకారం

శాసనసభలో ముఖ్యమంత్రి వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 4

మద్రాసువగరానికి మంచినీటి సరఫరా నిమిత్తం 15 శతకోటి ఘనపుటడుగులు నీరుకావాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం కోరగా మహారాష్ట్ర తన వంతుకు వచ్చిన నీటిలో 5 శతకోటి ఘనపుటడుగులు, మైసూరు 5 శతకోటి ఘనపుటడుగులు యివ్వడానికి అంగీకరించాయనీ, అందుచేత మనంకూడా మనవంతుగా 5 శతకోటి ఘనపుటడుగుల నీరు మద్రాసుకు యివ్వడానికి అంగీకరించామని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు శాసనసభలో తెలియజేశారు.

బడ్జెట్‌పై జరిగిన చర్చ సమాప్తిలో శ్రీ సంజీవరెడ్డి లోక్యాంకలిగించుకొని మాటాడుతూ ఇంకా ఇలా అన్నారు: (ప్రసంగంలోని కొన్ని భాగాలను విన్నయిచ్చాయి మిగిలిన భాగాలను ఇప్పుడు యిస్తున్నాము.)

మైసూరు ప్రభుత్వం తాను యిస్తానన్న 5 శతకోటి ఘనపుటడుగుల నీరు గోదావరినది కృష్ణానదిలో కలిసినప్పుడే యిస్తామని తెలియజేసింది. అందుచేత ఇప్పటికే దీని తొందర ఏమీలేదు. 300 మైళ్ళ పొడవున కాల్వ త్రవ్వాలంటే అది చిన్న విషయం ఏమీ కాదు.

అటువంటి దీర్ఘమైన కాలువ త్రవ్వాలంటే ఆ కాలువ వెంబడే ఉన్న భూములు సాగవుతాయి గనుక అందుకు ఎవరికీ అభ్యంతరం ఉండే పక్కరలేదు.

1951 ఒప్పందం

నదీ జలాల పంపకం గురించి జరిగిన 1951 ఒప్పందం పాత్రులలోనే ఎటువంటి సద్దుబాట్లుకూడా జరగవలసి ఉంటుందని ప్రధాని నెహ్రూ సమక్షంలో కాంగ్రెస్ కాకినాడ సభా పార్టీ సమావేశంలో నేను చెప్పాను. దేశపోరే అసలు ఒప్పందాల పవిత్రతకే భంగం వాటిల్లుతుందని చెప్పాను.

కేంద్ర జల విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీంతో కూడా ఈ విషయమే చెప్పాను. నదీ జలాలపై ఎట్టి ఒప్పందమైనా 1951 ప్రాతిపదికమీదనే జరగాలని చెప్పాయు. ఆ విషయం ప్రాతిమూలంగా కూడా తెలియజేశాను అంతేకాని ఆంధ్రప్రజల ప్రయోజనాలను పదిలే ఎట్టి ఒప్పందానికి కాము ఒప్పుకోబోమని అన్నాను"

రక్షణనిధి

రక్షణనిధి సేకరణ బలవంతంగా జరిగిందని సభ్యులు ఆరోపించారు. పేదవాడు బిచ్చంగా కే యిచ్చాడు. కాని ధనవంతులు మాత్రమే నిర్బంధంగా వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు చేస్తున్నారు. ఎందుకంటే జాతీయ రక్షణ నిధికి వీరే తక్కువ యిస్తున్నారు. లేదా యివ్వకుండా ఎగ్గేస్తున్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: ఒక ప్రభుత్వ శాఖకు చెందినవారు వెళ్ళి రక్షణనిధి వసూలుచేసిన తరువాత, మరో శాఖకు చెందినవారు వెళి తమవంతు వాటా చెల్లించమని అడుగుతున్నారు. నేను యిదివరకే యిచ్చాను పొమ్మంటే అని చెప్పినప్పటికీ వినడంలేదు.

శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ: గుంటూరులో ఒక వ్యక్తి స్వచ్ఛందంగా, రక్షణ కమిటీ ఏర్పడక ముందే తనవంతు విరాళంగా రు 10 వేలు ఇచ్చాడు. కాని తరువాత బస్తాకు రెండు రూపాయలు చొప్పున యిస్తే కే అడుగుకు కావలసిన 500 సిమెంటు బస్తాలకు పర్మిషన్ యిస్తామని అన్నారు.

కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలలో గ్రూపులు

కాంగ్రెస్‌లో గ్రూపులున్నాయని ప్రతిపక్ష సభ్యులు ఏదో ఆరోపణ చేశారు. కాంగ్రెస్‌లో గ్రూపులున్న సంగతి వారికు తెలియదు. గత 1 సంవత్సరంలో అన్ని నిర్ణయాలు ఏకగ్రీవంగానే జరిగాయి. గ్రూపులతో మేము విసుగుపుట్టుకుపోవాలని వాళ్లకోరిక.

కమ్యూనిస్టుపార్టీలోని సైనికులు, రష్యా లాబీ అని పేర్లతో గ్రూపున్నారు. నా విచారం అల్లా ఇండియా లాబీ అని ఎవరూ పేరు అనరు సుందరయ్య గ్రూపు అని, రాజేశ్వరరావు గ్రూపు అని అందరూ అంటున్నారు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు: అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేసిన విభేదాలు సిద్ధాంతాలకు సంబంధించినవని కాంగ్రెస్ గ్రూపు తగాదాలతో నీటిని పోలడం హాస్యాస్పదం. కాంగ్రెస్‌లో గ్రూపులు స్వాస్థ్యప్రయోజనాలతో ఏర్పడినాయని అందరికీ తెలుసు.

ముఖ్యమంత్రి: సిద్ధాంత విభేదాలు కాంగ్రెస్‌లో కూడా ఉన్నాయి. కొంతమంది ప్రభుత్వ రంగంలో విశ్వాసం ఉంచుతారు. కాంగ్రెస్‌కి కూడా ఒక సిద్ధాంతమంటూ ఉంది. సిద్ధాంతమంటూ లేకపోతే ఒక రాజకీయపార్టీ ఇన్ని సంవత్సరాలుండడానికి వీలు లేదు ప్రతిపక్షాన్ని ఎత్తిపొడవాలని కావాలని కాదు కాని నన్ను ఎత్తిపొడిస్తే నేను కూడా ఎత్తిపొడవవలసి వస్తుంది.

నేను ముఖ్యమంత్రిగా పదవి విరమించి గవర్నర్‌గా వెళ్ళిపోతున్నానని ఇటీవల పుకార్లు పుట్టించారు. ఈ పుకార్లు ఎక్కడనుండి బయలుదేరాయో తెలియదు ఇరవై నుండి బయలుదేరాయనుకుంటాను. కాని, నేను కాంగ్రెసు అధ్యక్షుని, లాల్ బహదూర్ శాస్త్రిని కలుసుకున్నప్పుడు వారు ఈ పుకార్లగురించి ఆశ్చర్యం ప్రకటించారు. నేను గవర్నర్ గిరీ పుచ్చుకోడానికి ఇంకా చిన్న వయస్సులోనే ఉన్నాను. గవర్నర్ పదవి, పటాటోపం అంటే నాకేమీ హితవులేదు. తను ముఖ్యమంత్రిగా చేసుకొని నాకు అత్యున్నత గౌరవాన్ని ఆంధ్ర ప్రజలు యిచ్చారు. నేను ఆ బాధ్యతలలోనే ఉండి మరికొన్ని ఏళ్ళపాటు వారికి సేవ చేయదలిచాను"

కాంగ్రెస్ పక్షాల కరతాళ ధ్వనుల మధ్య ముఖ్యమంత్రి ఆసనం అలంకరించారు.

నైజాం నవాబు బంగారం విలువ

ఏడుకోట్లని మొరార్జీ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 4

ప్రపంచంలో పెద్ద భాగ్యవంతుడని ప్రసిద్ధి చెందిన నిజాం నవాబు తన బంగారు నిలువల విలువ ఏడు కోట్ల రూపాయలని 1958 లో తెలియచేశాడు.

నేడిక్కడ జరుగుతున్న కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సమావేశంలో కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి ఈ విషయాన్ని బయటపెట్టారు. ఈ బంగారపు నిలువలపై అప్పటి కేంద్ర ప్రభుత్వం ఆయనకు కొంత అప్పుగా మంజూరు చేసిందని శ్రీ దేశాయి చెప్పారు.

నేపాల్ ద్వారా చైనాకు భారత కిరోసిన్

లోక్‌సభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, మార్చి 4

భారత-నేపాల్ సరిహద్దులో ఇట్టి నిబంధనలు చాలా కఠినమైనవి నేపాల్‌కు సరఫరా చేయబడుతున్నదని, అది ఆ తరువాత నేపాల్ నుండి చైనాకు పోతున్నదని కొన్ని ఫిర్యాదులు ప్రభుత్వానికి వచ్చిన విషయాన్ని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో ధృవపరిచారు.

శ్రీ యోగేంద్ర ఝా అడిగిన ప్రశ్నకు శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ నేపాల్‌కు పంపించదలచిన కిరసనాయిల్ కోటా నిర్ణయించబడిందనీ, అయితే, నేపాల్‌కు అవసరాలనుబట్టి కోటాను పెంచుకున్నారని చెప్పారు. నేపాల్‌కు సూచనా కంపెనీల ద్వారా, తదితరరంగాలనూ ఎగుమతి అవుతున్న కిరసనాయిల్ విషయమై ప్రభుత్వం ఆలోచించుకున్నదన్నారు.

14 వన్నెల బంగారంతో ఆభరణాల తయారీ

రాజ్యసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, మార్చి 4

14 వన్నెల బంగారాన్ని తయారు చేయడానికి గాని, 14 వన్నెల బంగారం ఆభరణాలను తయారుచేయడానికి గాని యంత్రాలను విదేశాలనుండి దిగుమతి చేసుకోనేందుకు ప్రస్తుతానికి ఎలాంటి ప్రతిపాదనాలేదని రాజ్యసభలో నేడు ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ వి. ఆర్. భగత్ తెలియజేశారు.

శ్రీయుతులు వి. యస్. బోర్డికూర్, యస్. పి. భార్గవా, ఎ. డి. మణి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ 14 వన్నెల బంగారాన్ని తయారు చేయడానికి సంబంధించిన అన్ని విషయాలు బంగారం కంట్రోలు బోర్డుకు సంబంధించిన ఒక సాంకేతిక కమిటీ పరిశీలించుకున్నదని తెలియజేశారు.

శ్రీ మగ్దుం విమర్శ

(1 వ పేజీ తరువాయి)

వసర వస్తువులను కొనుక్కోలేక పోతున్నారు.

ఉదాహరణకు: కిరసనాయిలు విషయం చూడండి. 1951-56 లో ప్రభుత్వానికి కిరసనాయలుపై ఎక్సైజు పన్ను ద్వారా రు 26 లక్షలు వస్తే 1962-63 నాటికి 14 కోట్లు పెరిగింది. సామాన్య ప్రజలే ఈ భారాన్నంతా మోయవలసి వస్తుంది అందుచేత ఈ బడ్జెట్ ప్రతికుటుంబ బడ్జెట్‌ను తారుమారు చేస్తుంది.

మనజాతీయ నాయం రు 1725 కోట్ల లోను రు 776 కోట్లు ఏడు కుటుంబాల చేతుల్లో ఉంది. దీనప్పటికీ ఈ వర్గాల మీద పన్నులను ఏవిధంగా తగ్గిస్తున్నారో చూడండి. ఆదాయపు పన్ను రు 155 కోట్ల నుండి రు 137 కోట్లకు తగ్గింది. సంపద పన్ను రు 3 కోట్ల 31 లక్షల నుండి రు 25 లక్షలకు తగ్గింది. అదేవిధంగా వ్యయం పన్ను, కార్పొరేషన్ పన్నులుకూడా తగ్గించబడినాయి.

కార్మిక కర్షకులకు జోహార్లు

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో అనేక బరువులు కాపలు భరించుకూ, ఉత్పత్తి అధికం చేసిన కార్మిక కర్షక జనులకు నేను జోహార్లు అర్పిస్తున్నాను. మరో వైపున నేడు పరిస్థితులు విషమం రూపం దాలుకున్నాయి. చేలాని ఉపాధ్యాయులకు, సర్కారుగుమాస్తాలకు, వి.ఎల్.టి.డి కంపెనీ వెంపలైన పుగాకు కంపెనీల కార్మికులకు నిరుద్యోగం సంభవించింది.

ఈ సమయంలో ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి జోక్యం కలుగజేసుకొని: "ఈ రెండింటి మింటు కమ్యూనిస్టుల అధీనంలో ఉన్న కార్మిక సంఘానికి, మేనేజ్‌మెంటుకు మధ్య సంఘర్షణ ఫలితం కాదా? అని ప్రశ్నించారు.

శ్రీ మగ్దుం ఆర్థిక మంత్రికి సమాధానం యిస్తూ "పార్లమెంటు ఒడంబడిక ప్రకారం ఇందులో ప్రభుత్వం, మేనేజ్‌మెంటు, కార్మికసంఘంభాగస్వాములు. అందుచేత కార్మికులకు రిట్రెంచి చేయడానికి మేనేజ్‌మెంటుకు ఎట్టి హక్కూ లేదు" అన్నారు. తను ప్రసంగం కొనసాగిస్తూ ఇంకా ఇలా అన్నారు:

అల్విన్స్ ఫ్యాక్టరీ కార్మిక వివాదం

"ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, సంప్రతింపులద్వారా రాజీ పరిష్కారాలకు ప్రయత్నిస్తూంటే అల్విన్స్ ఫ్యాక్టరీ మేనేజ్‌మెంటు పరిస్థితులను విషమింపజేసింది. బోనసు గురించిన వ్యాయమైన కోర్కెను అంగీకరించకుండా నిరాకరించింది. ఫ్యాక్టరీ లైటు, లోపల కార్మికులలోని వివిధ గ్రూపులమధ్య సంఘర్షణలు జరిగాయి. కార్మికసంఘం ఎన్నిసార్లు విజ్ఞప్తిచేసినా పోలీసులు రాలేదు. రక్షణ యివ్వలేదు. అల్విన్ ఫ్యాక్టరీ మేనేజ్‌మెంటుకు లేబర్ కమీషనర్ ముందు "తాము పారిశ్రామిక శిక్షణ నియమావళికి, పారిశ్రామిక శాంతి తీర్మానానికి కట్టుబడి వుండ సరసరంలేదని చెప్పడానికి" దస్తూలు వచ్చాయి. కాని ఇటువంటి మేనేజ్‌మెంటుపై ప్రభుత్వం ఇంతవరకు ఎట్టిచర్య తీసుకోలేదు.

ప్రభుత్వం తటస్థంగా అలోచనంగా కూర్చుంటే ఉత్పత్తి చాలా శోచనీయమవుతుంది.

అధికధరలు

ప్రభుత్వం కూడా మార్కెట్లో ప్రకటించినదే ధరలు పెరగకుండా ప్రభుత్వంఅరికట్టలేదు. దిట్టవ్యాపారులు ప్రజల జీవితంతో చెలగాటమాడుకూడే ఉంటారు.

ఇక ప్రణాళిక వనరుల గురించి: రెండేళ్ళ పంచవర్షాల్లోను ఏడాదికి యి. 72 కోట్లు చొప్పున ప్రణాళిక నిమిత్తం డబ్బు ఖర్చుపెట్టడానికి ఆర్థిక మంత్రి ఎక్కడనుండి తెస్తారో? దయచేసి చెబితే బాగుంటుంది.

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి విషయం చాలా శోచనీయంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం మనరాష్ట్రాన్ని అతి దారుణంగా నిర్లక్ష్యం చేస్తూంది కొన్నిరకాల పరిశ్రమల్లో, ఉదాహరణకు పారిశ్రామిక యంత్ర పరికరాలు, బైసికిళ్లు, చిన్న పరిశ్రమల పనిముట్లు, బోల్టులు, నట్లు, ఎలక్ట్రిక్ మోటార్లు మొదలైన వాటిలో ఆంధ్రకు ఒక్క రైపైసా కూడా ఇవ్వలేదు కాని రెండు మూడు రాష్ట్రాలకు మొత్తం లైసెన్సులలో 70 వంతులు యిచ్చారు.

ఆంధ్ర రాష్ట్రానికి జరుగుతున్న ఈ అన్యాయానికి ప్రధాన బాధ్యత కేంద్రానిదే అయినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం కూడా తక్షణ కర్తవ్యమీ స్థితికి పాలు పంచుకోక తప్పదు. ఎందుకంటేరాష్ట్ర ప్రభుత్వం దీర్ఘనిద్ర నుండి యిప్పుడే మేల్కాంచింది.

రాజధాని జంట నగరాలలో పరిశ్రమలకు నీటి సరఫరా పరిస్థితి చాలా క్లిష్టంగా ఉంది. అందువలన కొన్ని పరిశ్రమల నాంతరు ఆవరణలలో కార్మికులకు, పరిశ్రమకు కూడా బావులు తీసుకోవలసి వస్తూంది.

మంజీరా నీటి సరఫరా పథకం రాజధాని నగరంలో ఏర్పడే కొత్త పరిశ్రమలకు నీటి సరఫరాకు ఉద్దేశించబడింది ఈ నదికి 65 అడుగుల ప్రమాణంలో రిజర్వాయర్ కట్టవలసి ఉండగా ఇప్పటికి ఆరు అడుగుల ఎత్తుమాత్రమే నిర్మించారు. ఇట్టి స్థితిలో ఈ పని ఎప్పటికి పూర్తిఅవుతుంది?

కోడ్డుపనులా కార్పొరేషన్, మోటారు విడిభాగాలకు తయారుచేయడానికి పూనుకోవాలి. అందువలన విదేశ ద్రవ్యం పొదుపు అవుతుంది. అంతేగాక బస్‌లు సమర్థవంతంగా నడప వీలవుతుంది.

పరిపాలనా వ్యయంలో 1 కోటి రూపాయలు పొదుపు చేయడానికి ప్రభుత్వం దర్యాప్తు తీసుకున్నందుకు అభినందనలు తెలుపుతున్నాను. ఇంకా ఎక్కువ పొదుపు చేయడానికి ప్రయత్నించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. రాఘవులు విమర్శ

(1 వ పేజీ తరువాయి)

లకు పబ్లిసిటీలిస్తున్నారు. పాలంవుండి కొనిచేశ ఇబ్బందిపడే రైతులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ పథకం ఏర్పాటు చేశారు. కాని ఆచరణలో జరుగుతున్న దేమిటి? పూర్తిగా దానికి విరుద్ధం.

అలాగే ప్రజలకు జరిగే కొద్ది పాటి సహాయాల్లోకూడా వివక్షతమైనదు కొనాలా, ఖర్చు జరుగుతోంది. ఉదాహరణకు జనగాము తాలూకా జనగావులో పేదరైతు పారిశ్రామికులకు నిర్మించిన కాలనీ విషయం చూడండి. ఈ కాలనీకి ప్రభుత్వం యి. 6 లక్షలు ఖర్చుపెట్టింది. కాని ప్రస్తుతము ఈ కాలనీలో కేవలం ఇరవై తొమ్మిదిండ్లలో పేదరైతులున్నారు. మిగతా ఇండ్లన్నీ ఏ మాత్రం నివాసయోగ్యంగాలేవు. వాటిలోకొన్ని కొంత భాగం పడిపోయాయి కూడా.

శ్రీ పడాల వ్యాసుసుందరరావు (కా. ప్ర. సం.): తన గతరాత్రి ప్రసంగం కొనసాగిస్తూ, పల్లె ప్రాంతాలలో కుక్కకాట్లు ప్రమాదం ఎక్కువయ్యిందని, వాటిని ఏదైనా విషపదార్థంతో చంపడానికి పశువుల డాక్టర్లకు అనుమతి యివ్వాలని సూచించా. (వి. వి)

పార్లమెంటు ఉభయ సభల హోదా సమానమే'

రాజ్యసభ ఛైర్మన్ డాక్టర్ జకీర్ హుస్సేన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 4

రైల్వే, జనరల్ బడ్జెట్‌లపై వోటు చేసేహక్కు తమకు లేనప్పటికీ, వాటిపై జరగబోయే చర్చలలోనూ, ఇతర విషయాల్లోనూ లోక్‌సభ సభ్యులతో తమకు "సమానమైనహోదా" గలదని నేడు రాజ్యసభలో అన్ని పార్టీలకు చెందిన సభ్యులు గట్టిగా వాదించారు.

డబ్బుతో నిమిత్తంగల రైల్వే, జనరల్ బడ్జెట్‌లపై ముందుగా రాజ్యసభలో చర్చను పెడుతున్నారనీ, అలా చేయడం తమ హక్కును హరించడమే కాగలదని లోక్‌సభలోని సభ్యులు ఇటీవల ఫిర్యాదు చేశారు.

దానిపై రాజ్యసభలో ప్రస్తావన వచ్చింది.

కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా మాట్లాడుతూ రైల్వే, జనరల్ బడ్జెట్లపై రాజ్యసభలో ముందుగా చర్చజరపడం పెద్దతప్పని వారంరోజులక్రిందట లోక్‌సభలో ఒక ప్రతిపక్ష సభ్యుడు అభ్యంతరం చెప్పడం, దానిపై స్పీకర్ చెప్పిన మాటలు రాజ్యసభా సభ్యులకు బాధ కలిగించినవన్నారు. వారి అభ్యంతరానికి రాజ్యాంగరీత్యా గాని, సంప్రదాయం రీత్యాగాని, అవకాశమే లేదన్నారు. రాజ్యాంగాన్ని పది సంవత్సరాలుగా అమలు జరిపినప్పటికీ నేటికి కూడా అసలిటి సభలో "సంప్రదాయాలు" ఇలాంటి వివాదాలు లేకపోతే తప్పనిసరి అవుతున్నాయి.

ఛైర్మన్ డాక్టర్ జకీర్ హుస్సేన్ మాట్లాడుతూ రాజ్యాంగరీత్యా చూస్తే పరిస్థితి స్పష్టంగానే వుందనీ, ఉభయ సభల్లో ఒకటి ఎక్కువ, మరొకటి తక్కువ కాదనీ ఏమీ లేదన్నారు.

"మనం చేయవలసిన పనులకు చెందినవారం. మనం నిర్వహించవలసిన విధులు నిర్ణయించబడి వున్నాయి. ఒక సభ, మరొక సభకంటే అధికం అన్న సమస్య లేనేలేదు. ఈ విషయంలో వివాదానికే లేదని నా అభిప్రాయం"

"లోక్‌సభకు డబ్బు బిలులపై వోటు చేసేహక్కు ప్రత్యేకంగా వుంది. దీనివలన లోక్‌సభలోని కొందరు సభ్యులలో "హీనపాటు అవగాహన" కలిగి వుండవచ్చు. కాని బడ్జెట్ ఈ సభలో ముందుగా చర్చించరాదనడం పొరపాటు" అని డాక్టర్ జకీర్ హుస్సేన్ వివరించారు.

అంతకుముందు ఈ సమస్యపై శ్రీ భూపేష్ గుప్తా తీసుకున్న వైఖరిని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ దయాభాయి పటేల్, పి. యస్. పి. సభ్యుడు శ్రీ యమ్. యస్. గురుపాదస్వామి కాంగ్రెసు సభ్యుడు శ్రీ బి. కె. పి. సిన్హా, జనసంఘ సభ్యుడు, శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్, ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ ఎ. డి. మణి బలపరుస్తూ మాట్లాడారు.

బడ్జెట్‌పై ముందుగా చర్చించే అవకాశం రాజ్యసభకు తొలగించాలని అవతలి సభవారు కోరే వొత్తిడికి ప్రభుత్వం లొంగిపోరాదని సభ్యులంతా కోరారు.

దానిపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్య నారాయణ సిన్హా మాట్లాడుతూ వొత్తిడికి ప్రభుత్వం లొంగిపోయే సమస్య లేదన్నారు. క్రింది సభలోని వివిధ పార్టీల సభ్యులు కేవలమనూ, సభలో మా ఈ విషయమై సమస్యను లేవనెత్తారని, ప్రభుత్వం దానిని పరిశీలించాలనని చెప్పారని అన్నారు. ఈ సమస్యలో స్పీకర్ జోక్యం కల్పించుకొన్నప్పుడు ప్రభుత్వం తిప్పనిసరిగా పరిశీలించవలసి వుంటుందన్నారు.

బడ్జెట్‌లో చేయబడే మార్పులను మాత్రం లోక్‌సభలోనే ప్రకటించడం జరుగుతుందన్నారు.

ఉభయ సభలకు చెందిన పార్టీల నాయకులు సమావేశమై ఈ సమస్యను పరిశీలించి, ఉభయ సభల సభ్యులకు సంతృప్తికరంగా వుండే విధంగా ఒక పరిష్కారానికి రావడం అవసరమని శ్రీ సిన్హా అన్నారు.

సమస్యలు అనుకూలమైన పద్ధతిలో మార్పు తీసుకొని రావడం పట్ల సభ్యులు వ్యతిరేకతను వెలిబుచ్చారు.

బోధన్ మున్సిపాలిటీ రద్దుకు నిరసన

నిజామాబాద్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ తీర్మానం

నిజామాబాద్, ఫిబ్రవరి 4

బోధన్ మున్సిపాలిటీని ప్రభుత్వం రద్దుచేసినందుకు నిరసిస్తూ నిజామాబాద్ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం ఇటీవల ఇక్కడ సమావేశమై తీర్మానించింది. నిజామాబాద్ మునిసిపల్ చైర్మన్‌పై విశ్వాస రాహిత్య తీర్మానం ముఖాక్షలో తెస్తున్నందున దీనిని బలపరచరాదని నిర్ణయించారు.

నియోజకులైన స్థానికులకుప్రభుత్వము తగు సహాయం చేయాలనీ, వారికి ప్రత్యామ్నాయ ఉద్యోగాలు కల్పించాలనీ అన్నారు.

రాజీనామా చేసిన విరుగులకు మార్చి ఒకటి రెండు వారాలలో పెద్దయెత్తున ఆందోళన జరగాలని నిర్ణయించారు.

శ్రీ రాజేన్ బాబుకు వైద్యసహాయంలో అశ్రద్ధ?

పి. యస్. పి. శాసనసభ్యుని ఆరోపణ

పాట్నా, మార్చి 4

డాక్టరు రాజేంద్రప్రసాద్ ఉపయోగార్థం పాట్నా విద్యార్థి కాలనుండి పదానికి ఆర్థికమంత్రి కిషను తొలగించే సాధనాన్ని పంపటంలో రెండుగంటలు ఆలస్యమయిందని ఆ రాత్రే ఆయన ఇది పోయారని బీహారు శాసనసభ్యుడు పి. యస్. పి. సభ్యుడు కిషోర్ జీవ్ సింగ్ నేడు తెలియచేశారు.

ముఖ్యమంత్రి పండిట్ ఝా జోక్యం కలుగజేసుకొని ఆవిషయాన్ని స్వయంగా పరిశీలిస్తానని వివరణకూడా ఆయన అన్నారు.

మాజీరాష్ట్రపతి మృతికి విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ సంతాపం

విజయవాడ, మార్చి 4

మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ మృతికి గాఢ సంతాపాన్ని తెలియజేస్తూ నేటి సాయంత్రం జరిగిన విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో తీర్మానించారు.

కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ యస్. ఎం. ఏ ఖుద్దూస్ అధ్యక్షతన సమావేశం జరిగింది. తీర్మానాన్ని అధ్యక్షులు ప్రవేశపెట్టారు.

శ్రీయుతులు ఉప్పులపాటి రామచంద్రరాజు, దమ్మాలపాటి రామారావు గార్లు, శ్రీ రాజేంద్రప్రసాద్ జీవితవిశేషాలు, స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చేసిన త్యాగాలను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

తీర్మానం ఆమోదించిన తరువాత సభ్యులందరూ మౌనం లేచి నిలబడి తమ శ్రద్ధాంజలి ఘటించారు. (వి. వి)

శ్రీ రాజేంద్రప్రసాద్ మృతికి సంతాపం

విజయవాడ, మార్చి 4

డాక్టర్ రాజేంద్రప్రసాద్ మృతికి తీవ్ర విచారం వెలిబుచ్చుతూ క్రింది సంస్థలు తీర్మానించాయి. కొన్నిచోట్ల హార్తాళ్ జరుగుతాయి.

ఉస్మానియా హిందీ మహావిద్యాలయం, విశాఖపట్టణం కొత్తపేట మార్కెట్ చిల్లర వర్తకుల సంఘం, ఏలూరులో హార్తాళ్, రాజమండ్రి హార్తాళ్, గుంటూరు తాపీవర్కర్సు యూనియన్, తెనాలి బట్టలదుకాణాల గుమాస్తాల యూనియన్, గోవాడ, జి పి హైస్కూలు, తెనాలి తాపీ వర్కర్సు యూనియన్, అవనిగడ్డవర్తక సంఘం, విజయవాడ బట్టలమార్కెట్ వర్తక సంఘం, విద్యానికేతన్, హనుమంతరాయ గ్రంథాలయ విద్యార్థులు, దక్షిణభారత హిందీప్రచారసభి (ఆంధ్ర), విజయవాడ బాటు హార్డుకు వర్తక సంఘం, బందరు మిల్లు యూనిక సంఘం, బందరు యూనిక కాంగ్రెసు సంఘం, విజయవాడ న్యూఫ్రెండ్సు ఆర్ట్సు థియేటర్, వుయ్యూరు లలితకళాసమితి, కాడేపల్లిగూడెంలో హార్తాళ్, తాడేపల్లిగూడెంలో హార్తాళ్, తాడేపల్లి ఆర్యవైశ్య యువజన సంఘం, పిఠాపురం సరోజినీ ఎంప్లాయీస్ యూనియన్, సాలూరు హార్తాళ్, గోకవరపల్లి హయ్యర్ సెకండరీ స్కూల్, ఖమ్మంలో హార్తాళ్ జరిగింది.

లేఖలు

ఆంధ్ర విశ

'సామాన్య ప్రజలకు భారం కానివిధంగా పన్నులు వేయాలి'

రాజ్యసభలో బడ్జెటుపై చర్చను ప్రారంభించుతూ శ్రీభూపేష్‌గుప్త సూచన

న్యూఢిల్లీ, మార్చి 4

"కొత్తపన్నుల ప్రతిపాదనలలో రు 80-90 కోట్ల మేరకు తగ్గించుకొనగల అవకాశాలు వున్నాయని, రక్షణకు అవసరమయిన ధనాన్ని సామాన్య ప్రజలకు భారంకాని విధంగా ఇతర మార్గాల ద్వారా సేకరించుకొనవచ్చునని నేడు రాజ్యసభలో బడ్జెట్ ప్రతిపాదనలగురించి చర్చ ప్రారంభించుతూ శ్రీ భూపేష్‌గుప్త అన్నారు.

కొత్తబడ్జెటు పన్నుల ప్రతిపాదనలపై రాజ్యసభలో పలువురు సభ్యులు విమర్శలు కైకిని తీసుకున్నారు. దేశ రక్షణకు, అభివృద్ధి పథకాలకు వనరులు పెంచుకోవాల్సిన దాన్ని సాధారణంగా అంతా అంగీకరించుతున్నారు.

రు. 275 కోట్ల మేరకు కొత్త పన్నులను విధించుతూ ఆర్థికమంత్రి శ్రీమొరార్జీ దేశాయి ప్రవేశపెట్టిన బడ్జెటు వలన జీవన వ్యయం పెరుగుతుందన్న హెచ్చరికను ప్రస్తావించినవారు సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు. ఈ బడ్జెటు ప్రతిపాదనలు వీడ తరగతి వర్గాలపై అధికంగా దెబ్బతీస్తాయని నేడు మాట్లాడిన సభ్యులలో చాలమంది వాదించారు.

పన్ను ప్రతిపాదనలు, అసమానంగా జరిగాయని, పేదలను అణగార్చేవిధంగా వున్నాయని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్త గట్టిగా విమర్శించారు. కిరసనాయిలు, కాగితం, తేయాకు, కాఫీ, సబ్బులు వగైరా నిత్య జీవితావసరాలయిన వస్తువులపై కొత్తగా ఎక్సైజుపన్నులు విధించడం మానుకోవాలని కాంగ్రెసు సభ్యులు విమర్శించారు.

స్వతంత్రపార్టీ సభ్యుడైన శ్రీ దయాభాయి పటేల్ కూడా బడ్జెటును గట్టిగా విమర్శించారు.

బాల్టుకోటలుపాటు జరుగనున్న చర్చను ప్రారంభించుతూ శ్రీ భూపేష్‌గుప్త కొత్తపన్నుల విధింపు రు. 80-90 కోట్ల మేరకు తగ్గించగల అవకాశాలు వున్నాయన్నారు. ఇతర మార్గాలద్వారా అవసరమయిన వనరులను చేకూర్చుకోవచ్చునని అంటూ, కంపెనీలపై సంపదపన్ను పెంచడం, బోనసుపై టాక్సు పెంచడం, ప్రావిడెంటు ఫండు నిధులను పెంచడం, కంపెనీలకు యిచ్చిన అప్పులను తిరిగి వసూలు చేసుకొనడం కొన్ని మార్గాలుగా ఆయన సూచించారు.

బర్మా, సిలోన్ దేశాలలో జరిపినట్లు, మన దేశంలో కూడా విదేశస్థుల చేతులలోవున్న బ్యాంకులను, మాన పరిశ్రమలను, గనులను జాతీయకరణ చేయాలని శ్రీగుప్త విజ్ఞప్తిచేశారు. బ్యాంకులను సాధ్యమైనపరమాణాలు, దేశ ఆర్థిక వ్యవస్థపై గట్టి అజమాయిషీ ప్రభుత్వం అమలు పరచాలని, దేశప్రయోజనాలకు బ్యాంకుల నిల్వలను ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. దేశంలో అత్యవసర పరిస్థితి ఉన్నన్ని రోజులు మూతి సంస్థానాధిపతులకిచ్చే రాజభరణాలను ఆపుచేయాలని శ్రీ గుప్త వాదనను కాంగ్రెసు సభ్యుడయిన శ్రీ గోవిందరెడ్డికూడా బలపరచారు.

శ్రీ భూపేష్‌గుప్త, దాల్మియా-జైన్ వ్యాపార సంస్థలపై వివియన్ బోసు కమిషన్ యిచ్చిన నివేదికను ప్రస్తావించారు. "ఆది మన దేశంలో పెద్ద వ్యాపారస్తుల విధానాన్ని మొత్తంగా వివరించి బయటపెట్టుతున్నది, వారుపనిచేసేవిధం వారి మోసాలు, దగాలు, అక్రమాలు అన్నీ బయటపెడుతున్నది". ఇందుకు బాధ్యులయినవారినిశిక్షించడంలో జాప్యమేమి చేయరాదని ఆయన అన్నారు.

న్యూ ఏషియా టిక్ ఇన్సూరెన్సు కంపెనీ, ది రూబీ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ వ్యవహారాలను పరిశీలించిన కార్టర్డు ఎకౌంట్లు వివేచనను ప్రభుత్వం అమలిచిపెడుతున్నదని శ్రీ గుప్త అన్నారు. "ప్రభుత్వం వాటిని బయట పెట్టమనండి. పార్లమెంటులో వాటిపై చర్చ జరగనివ్వండి" అని ఆయన కోరారు.

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కామరాజ్ బడ్జెటు ప్రతిపాదనలు సోషలిస్టు తరహాను పోలివున్నాయని బలపరచారు;

దాల్మియా - జైన్ ముఠాకు లైసెన్సు నిలుపుదల

న్యూఢిల్లీ, మార్చి 3

దాల్మియా-జైన్ గ్రూపు కుంభకోణంపై విచారణకు బోస్ కమిషన్ నివేదిక పరిశీలన దృష్ట్యా వారిపై చర్యతీసుకునే వరకు వారిపేర పరిశ్రమల స్థాపనకువచ్చిన దరఖాస్తులనునిలిపివుంచడానికిప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

దాల్మియా - జైన్ ముఠా సాగించిన అక్రమ చర్యలనుగురించి విచారించేటందుకు ఇద్దరు సభ్యులతో కూడిన ఒక సంఘాన్ని నియమించటం జరిగింది. ఈ సంస్థలలో భాగస్వాములయిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవలసిందీ ఈ మిటి సూచిస్తుంది.

తన స్వంత యింటిలో పాని త్రవించుకోవడానికి ఒకరు పెట్టుకున్న దరఖాస్తును, 10 సంవత్సరాల అనంతరం కమిటీ మున్సిపాలిటీ ఆమోదించింది.

శ్రీమతిలక్ష్మీమీనన్ మనిలా రాక

మనిలా, మార్చి 4

రేపు ఇక్కడ ప్రారంభం కానున్న ఐక్యరాజ్యసమితి ఆసియా, ప్రాచ్య రాజ్యాల ఆర్థిక సంఘ సమావేశంలో పాల్గొనుటకుగాను భారత విదేశాంగ సహాయమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడిక్కడకు వచ్చారు.

ఈ సంఘం నుండి కామన్‌వెల్త్‌లోనికి వైదొలగించడానికి పోలిటికల్ యూనియన్ చేసే మరో ప్రయత్నాన్ని భారతదేశం బలపరుస్తుందా అని విలేకరులామెను అడిగారు. "ఆ సంగతి నాకు తెలీదు." అన్నారామె.

హెలికాప్టర్లలైసెన్సు

న్యూఢిల్లీ, మార్చి 4

అరాటి హెలికాప్టర్లకు కావలసిన ఫ్రెంచిగాస్‌టర్బైన్ ఇంజన్ల నిర్మాణానికి కావలసిన లైసెన్సు భారతదేశానికి లభించినదని, రక్షణ ఉత్పత్తిమంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ పి. సి. బారువాకు ఆయన లిఖిత పూర్వక సమాధానమిస్తూ, ఒప్పందం ప్రకారం, ఈ ఇంజన్లను భారతదేశంలో ఉత్పత్తిచేసి, ఈ దేశంలో అమ్మడానికి ప్రత్యేక హక్కునూ, ఇతరదేశాలకు దేశాల్లో అమ్మడానికి సాధారణ హక్కునూ ఇచ్చారని చెప్పారు.

ఈ ఒప్పందం ప్రకారం, ఈ ఇంజన్ల ఉత్పత్తికర్మాగారాల స్థాపనకు ఫ్రెంచి కంపెనీ తోడ్పడుతుంది, భారత సాంకేతిక నిబ్బందికి ఆ కంపెనీ శిక్షణ యిస్తుందని ఆయన చెప్పారు. బాయిదా దుసరుకు కొద్దిసంవత్సరాల్లో చెల్లించాల్సి వుంది.

దేశ భద్రతదృష్ట్యా, లైసెన్సు దుసరుకు ఎంతో, ఆ కంపెనికిచ్చేపాళ్ళు ఎంతో చెప్పడం మంచిదికాదని ఆయనన్నారు.

విమాన రక్షణకు గాను, విమానాలను కూల్చే మిసైలులు కొనే ప్రతిపాదనగాని, ఉత్పత్తిచేసే ప్రతిపాదనగాని ఉన్నదా అని శ్రీ విభూతిమిశ్రా అడిగారు.

దేశ భద్రత దృష్ట్యా, దాటికి సంబంధించిన సమాచారం చెల్లడి చేయడం మంచిదికాదని రక్షణమంత్రి శ్రీ వై. బి. చావన్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

ప్రతి పంచాయతీకి ఒక రేడియో సరఫరా సమస్య

న్యూఢిల్లీ, మార్చి 4

పంచాయతీ వున్న ప్రతి గ్రామానికి ఒక రేడియోను సరఫరా చేయాలనే విషయం ప్రభుత్వం ఆలోచనలో వున్నదని సమాచార శాఖామంత్రి శ్రీ కేశవాడ గోపాలరెడ్డి నేడు లోక్‌సభలో చెప్పారు.

ప్రతి సంవత్సరం, ఈ సమాచార మంత్రిత్వశాఖకు కేటాయించే నిధులపై ఈ పథకం అమలు ఆధారపడి వుంటుందనీ, ఈ రేడియో ఖరీదులో కొంత భాగాన్ని రాష్ట్రాలు భరించవలసి వుంటుందిగనుక, దాటి యిచ్చేపైకూడా ఆధారపడి వుందనీ ఆయన చెప్పారు.

సరిహద్దున భారత్ కోల్పోయిన ఆస్తివిలువ

న్యూఢిల్లీ, మార్చి 4

సరిహద్దుపోరాటంలో, చైనా కైవసమయిన భారత ఆస్తి పాస్తుల విలువ మొత్తం, సుమారుగా రు 4 కోట్లు ఉంటుందని, రక్షణమంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు లోక్‌సభలో చెప్పారు.

చైనావారు తిరిగి ఇచ్చిన ఆస్తి విలువ రు 5 లక్షలుంటుందని ఆయన అన్నారు.

శిస్తు వసూళ్ల విషయంలో అక్రమాలుకూడదని ఉత్తర్వులు

హైదరాబాద్, మార్చి 4

శిస్తు బకాయిలు వసూలుచేసే సందర్భంలో పేద రైతాంగానికి అక్రమంగా యిబ్బందులు కలిగించవద్దని రెవెన్యూ అధికారులకు గట్టి ఆదేశాలివ్వబడ్డాయనిరెవెన్యూ మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి నేడు ప్రదేశ్ శాసనసభలో వెల్లడించారు.

భూమిశిస్తు, జిల్లాల పరిపాలన, జమీందార్లకు నష్టపరిహారం విషయాలకు సంబంధించి మొత్తం రు. 7.78 కోట్ల పద్దును రెవెన్యూమంత్రి నేడు శాసనసభలో ప్రతిపాదించారు. ఆ సందర్భంగా ఆయన పై విషయం వెల్లడించారు.

ఈ పద్దుకు సభ్యులు 815 కోతతీర్మానాలు ప్రతిపాదించారు.

వచ్చే సంవత్సరం మొత్తం రెవెన్యూ ఆదాయం రు 16.50 కోట్లుండగా, నిదల ఆయన అంచనా వేశారు. ఈ మొత్తంలో అదనపు భూమిశిస్తు పట్టం ద్వారా జరిగే వసూళ్ళుకూడా చేర్చబడ్డాయి.

అదనపు భూమిశిస్తు పట్టం అమలు జరిగే సందర్భాలలో ఏవైనా అవకతవకలు జరుగుతే, వాటిని అధికార, అధికారేతర ప్రముఖులతో చర్చించి సరిచేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని రెవెన్యూమంత్రి వివరించారు.

ప్రత్యేక ఉద్యమంద్వారా శిస్తు బకాయిల వసూళ్ళకు పూనుకొన్నామనీ, ఇందులో రు 4.83 కోట్లు వసూలవాలనీ వుందనీ, ఇందులో రు 1.19 కోట్లు వసూలుచేయడానికి వీలులేదని ఆయన అన్నారు.

గత యేడాది అదనపు భూమిశిస్తు పట్టాన్ని అమలు జరిపించినట్లు ఖరీఫ్, రాబీ పంటలపైశిస్తు వసూళ్ళు దుడువలేకనీ ఈ నెల 15 దాకా పొడిగించినట్లు ఆయన ప్రకటించారు.

పట్టాదారులకు పూర్తిజేసిన రశీదు పుస్తకాలను నిపంధనప్రకారం జులై నాటికైనా అందించాలని ప్రభుత్వం రెవెన్యూ బోర్డులకు ఆదేశించిందని రెవెన్యూ మంత్రి తెలియజేశారు.

1952 నవంబరు 1 నాటికి తర్కాపీ యజమానులకింద బకాయిలున్న పాత్రు రు.3.86 కోట్లున్నదని ఆయనఅన్నారు.

నిమ్నకులాలు, నిమ్నతెగల వారికిచ్చిన తర్కాపీ యిలాలపై, వారి పాలనకి ఆదాయం విలువేల రూపాయలకు మించనట్లయితే, 50 శాతం రేటులో శిస్తు వసూలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

మెట్టభూములపై నీటితీరువా హెచ్చింపు

రెవెన్యూమంత్రి సమర్థన

హైదరాబాద్, మార్చి 4

మెట్టభూములపై నీటితీరువాను నూటికి నూరుపాళ్ళు పెంచడాన్ని రాష్ట్ర శాసనసభలో రెవెన్యూమంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి నేడు సమర్థించారు. మెట్ట, మాగాణి భూముల మధ్య భేదాలను తొలగించడానికి యిది అవసరమని ఆయన అన్నారు.

మెట్టభూములపై యకరం ఒక్కంటికి రు. 6-2 శిస్తు విధించుతున్నారని, దానిని ఇప్పుడు 7 % పెంచారని, నీటి తీరువాను ఎకరంఒక్కంటికి రు 6.25అని దీనికూడా 100% పెంచారని, మొత్తం యకరం ఒకటికి రు 26 90 కట్టవలసి వస్తున్నదని, శ్రీ బానిలాల గోపాల కృష్ణయ్యగారు ఒక తీర్మానం ప్రవేశపెడుతూ అన్నారు. ఈ విధంగా విధించే మొత్తం గరిష్ట పరిమితి అయిన రు. 24 లను మించుతున్నదనీ, ఇది అన్యాయం, భరింపరాని భారమని ఆయన అన్నారు.

శ్రీ పంతా సత్యనారాయణకూడా ఈ విషయాన్ని కొట్టివేశారు. గరిష్ట పరిమితి రు 24 లకు మించకుండా వుంటేబాగుంటుందని ఆయన అన్నారు.

తీర్మానానికి సమాధానం చెబుతూ, రెవెన్యూమంత్రి ఈ క్రింది ప్రకటన చేశారు:

"1962 ఆంధ్రప్రదేశ్ అదనపుభూమిశిస్తు బిల్లు వలన మెట్టశిస్తులకు 50 న.పై. లకు తక్కకుండా 7 % పెంచబడింది. నీటి తీరువాను, భూమి తరగతిని బట్టి గరిష్ట, కనిష్ట పరిమితులను నిర్ణయించటం 100% పెంచబడింది. పలు భూములను, నీటిక్రింద సాగుచేస్తే ప్రత్యేక భారాన్నిలు ఏమి చెయ్యకుండా మెట్టభూములపై నీటితో సాగుచేస్తే నీటి తీరువాలను విధించడం ఒకే తరహా మెట్ట, మాగాణి మధ్య శిస్తు విధింపులో భేదాలు వుండకుండా పూడ్చేటందుకు నీటితీరువాను పెంచడం జరిగింది. (వి. వి)

గుంటూరు, మార్చి 4

ఇక్కడికి ఆరుమైళ్ళ దూరంలో ఓబుల్నాడు పాలెం సమీపంలో శ్రీ వి. సుబ్బారావుగారి కుమారుడు వెంకటేశ్వర్లు అనే ఆరుసంవత్సరాల పసికందుగల కుర్రవాడు ఒక పాడుబావిలో పడి మరణించాడు.

గాల్‌బ్రైత్ రాజీనామా?

వాషింగ్టన్, మార్చి 4

భారతదేశంలో అమెరికా రాయబారి కెన్నెత్ గాల్‌బ్రైత్ రాజీనామా చేసి అమెరికాకు తిరిగి రావడాన్ని త్వరపరచడానికి అమెరికా అధ్యక్షుడు కార్యాలయం ప్రతినిధి నిరాకరించారు. గాల్‌బ్రైత్ తన పదవికి రాజీనామా యివ్వడానికి నిర్ణయించుకున్నట్లుగా ఒక వార్త వెలువడింది.

గాల్‌బ్రైత్, అమెరికాకు తిరిగి వచ్చి, తన ప్రొఫెసర్ ఉద్యోగాన్ని స్వీకరించాలనుకుంటున్నానని తెలియజేశారు.

డిటెన్యూల విడుదలకై ప్రధానికి విశాలాంధ్ర సిబ్బంది టెలిగ్రాం

విజయవాడ, మార్చి 4

కమ్యూనిస్టు డిటెన్యూలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఈరోజు సాయంత్రం విశాలాంధ్ర విజ్ఞాన సమితి సంస్థలసిబ్బంది భారత ప్రధానికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి టెలిగ్రాములు పంపించింది.

సుమారు ఇరవైరోజుల క్రితమే ఈ సంస్థల సిబ్బంది మొత్తం 130 మంది సంతకాలతో కమ్యూనిస్టు డిటెన్యూలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి ఒక మెమొరాండం పంపింది.

మూడు న్యూస్ ప్రింటు ఫ్యాక్టరీలకు లైసెన్సులు

న్యూఢిల్లీ, మార్చి 4

వార్తా పత్రికలకు పనికివచ్చే కాగితాన్ని ఉత్పత్తి చేసే మూడు మిల్లులకు లైసెన్సు ఇచ్చారు సి, వేపా ఫ్యాక్టరీ విస్తరణకు సమ్మతించినదనీ పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానందకరుంగో నేడు రాజ్యసభలో చెప్పారు. న్యూస్‌ప్రింటు ఉత్పత్తికి సంబంధించిన పలు సమస్యలు పరిశీలించడానికి గాను అటు పరిశోధన సంస్థ సలహాసంఘంలో వేపా ఫ్యాక్టరీప్రతినిధిని చేర్చుటకునిర్ణయించినదన్నారు.

వచ్చే వేసవిలో రాష్ట్రపతి అమెరికా పర్యటన

న్యూఢిల్లీ, మార్చి 4

రాష్ట్రపతి రాధాకృష్ణన్ వచ్చే వేసవిలో అమెరికాలో అధికార పర్యటన చేస్తారని నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది. అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ, రాష్ట్రపతికి ఈ ఆహ్వానాన్ని పంపారు.

ఆయన పర్యటనతేదీ ఇంకా నిర్ణయం కాలేదు.

రాష్ట్రపతి పర్యటన, అమెరికా, భారతదేశాల స్నేహసంబంధాలకు చిహ్నమని ఆ ప్రకటన పేర్కొన్నది.

మార్కెట్ ధరపై బంగారం సేకరణకు మొరార్జీ విముఖత

అందువలన దొంగమార్కెట్టు పెరుగుతుందని ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 4

మార్కెట్ విలువపై ప్రజల నుండి బంగారం సేకరణకు పూనుకోవాలన్న ప్రతిపాదనను ఆర్థికమంత్రి గట్టిగా వ్యతిరేకించినట్లు తెలుస్తున్నది. అందువలన దొంగవ్యాపారం పెరిగిపోతుందని ఆయన అన్నారు.

నేటి సాయంకాలం ఇక్కడ జరిగిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సర్వసభ్య సమావేశంలో శ్రీ దేశాయి ప్రభుత్వ బంగారపు విధానాన్ని సమర్థించుకూ మాట్లాడారు.

బంగారం పట్ల ప్రజల్లో గల మమకారం, తత్ఫలితంగా దేశంలో బంగారం ధరలు పెరగడం వలన దొంగవ్యాపారం పెరిగిందని శ్రీ మొరార్జీ దేశాయి అన్నారు.

ఇంకు మూలంగా యేడాదికి ముప్పుదిమండి, నల్లభేట్టుమూపాయల విలువగల విదేశమారక ద్రవ్యం దేశం నష్టపడుతోందని శ్రీ దేశాయి అన్నారు.

ప్రభుత్వ బంగారం విధానం పెద్దఎత్తున విదుద్యోగానికి దారి తీస్తున్నదన్న వాదనను శ్రీ మొరార్జీ నిరాకరించారు. 1951 జనాభా లెక్కల ప్రకారము దేశంలో 8 లక్షల 62 వేలమంది స్వర్ణకారులున్నారన్నారు. ఇప్పుడు వారిలోగల లక్షలమంది పుండరచ్చునని అందరూ చెప్పారు.

స్వర్ణకారుల బిడ్డలకు అంబర్ చర్కా లాంటి జీవకృత్తులను నేర్పవచ్చునన్నారు.

అంబర్ చరుకాలవల కోసం అర్థరూపాయలంటే హెచ్చుపంపాదించడం సాధ్యం కాదని కాంగ్రెస్ సీనియర్ సభ్యుడు శ్రీ ఎ. పి. జెయిన్ అన్నారు చెప్పారు.

14 వన్నెల బంగారంతో ఆభరణాలు తయారుచేయవచ్చునని శ్రీ దేశాయి పునరుద్ఘాటించారు.

ప్రభుత్వ విధానం వలన నిరుద్యోగులైన స్వర్ణకారులకు జీవిత అలవెన్సులను చెల్లించాలన్న సూచనను శ్రీ దేశాయి నిరాకరించారు.

బంగారం కంట్రోలు విధానానికి వ్యతిరేకంగా విరుద్ధపడక శ్రీ తుహిన్ తాగి నాయకత్వం వహించారు.

దక్షిణాది నుండి వచ్చిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సభ్యులు మొత్తం మీద బంగారం కంట్రోలు విధానాన్ని బలపరిచారు. శ్రీ మతి లక్ష్మీకాంతమ్మ (ఆంధ్ర) మాట్లాడుతూ బంగారం విషయంలో ప్రభుత్వం అనుసరించుతున్న విధానాన్ని దేశంలో స్త్రీలంతా బలపరుస్తున్నారని చెప్పారు.

బంగారాన్ని జాతీయ రక్షణనిధికి యిచ్చి చేసుకుండా స్త్రీలకు పురుషులే అడ్డుపడుతున్నారన్నారు.

కాశీం ప్రసాద్ మరణానికి సానుభూతి తెలియజేస్తూ పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు ఒక సందేశం పంపారు.

వ్యవసాయ పనులకు విద్యుచ్ఛక్తి రేటు రు. 45 లకు హెచ్చింపు

ప్రభుత్వ యోచన

హైదరాబాద్, మార్చి 5

వ్యవసాయ అవసరాలకోసం యివ్వబడుతున్న విద్యుచ్ఛక్తి, ఒక్కొక్క అశ్వశక్తి యూనిట్‌కు, ప్రస్తుతం వున్నరు. 20 ల రేటును, రు. 45 లకు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖల మంత్రి వెల్లడించారు.

అయితే, ప్రభుత్వంలో ముందుగా ఒప్పందం కుదుర్చుకున్న రైతులు, విద్యుచ్ఛక్తి రేటు పెరిగిన దృష్ట్యా దాని వాడుకను నిలిపి వేసుకొనడానికి ప్రభుత్వం అంగీకరిస్తుందా అని సభ్యులడిగినప్రశ్నకు మంత్రి సమాధానం ఇవ్వకుండా అలాంటి సమస్యపై నిర్ణయం తీసుకోవలసిన బాధ్యతే విద్యుచ్ఛక్తి బోర్డుదే నన్నారు.

కిర్లంపూడి చక్కెర ఫ్యాక్టరీ వేలాం

ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 5

పిఠాపురంలోని చక్కెర ఫ్యాక్టరీని వేలం వేయాలని ప్రభుత్వం నిర్ణయించిందనీ, గత రెండేండ్లలోగా యీ ఫ్యాక్టరీకి చెరుకుఇచ్చిన రైతులకు డబ్బు చెల్లించలేక పోవడమే యీ నిర్ణయానికి కారణమని ముఖ్యమంత్రి యీరోజు శాసనసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా వెల్లడించారు.

ఈ సంవత్సరం ఫిబ్రవరి 22 వ తేదీ వరకు యీఫ్యాక్టరీ రైతులకు పన్నెండు వందల లక్షల రూపాయలు బాకీపడిందనీ, అందువల్ల వేలం జరిపించి, దట్టరీత్యా రైతులకు బాకీ బాకీలు చెల్లించాల్సిన స్థితి యేర్పడిందని వివరించారు.

అయితే చెరకు పంటను ఫ్యాక్టరీ వరకు చేర్చేటందుకు రైతులకు చెల్లించవలసిన రు. 20 8 లక్షల రూపాయల మొత్తం ఫ్యాక్టరీ యజమానులు, రైతాంగం తమ మధ్య మాత్రమే తేల్చుకోవలసినవిషయం అన్నారు.

ధర్మసాగర్ ప్రాజెక్టు రైతులపై కాల్పులు

హైదరాబాద్, మార్చి 4

వరంగల్ జిల్లా ధర్మసాగర్ ప్రాజెక్టు వద్ద 2 వందలమంది రైతులు పోలీసు ఉత్తర్వులను ధిక్కరించి, తూములను తెరవడానికి ప్రయత్నంచేశారనీ, వారిని చెదరిగొట్టడానికి సాయుధ రిజర్వు పోలీసులు నేడు కాల్పులు సాగించినట్లు అధికారుల కథనం. పోలీసులు ఒకసారి కాల్పులు సాగించారనీ, ఎవరూ గాయపడలేదనీ ఇక్కడకు సమాచారం అందింది.

ఇతరులు కాపాడుతారనుకోడం పొరబాటు

భారతదేశంలో స్థావరాలనుకోరే విదేశ సహాయంపైఆధారపడబోమని శ్రీ నెహ్రూ ప్రకటన

వాషింగ్టన్ పోస్టు విలేకరితో గోష్ఠి

వాషింగ్టన్, మార్చి 4

"అమెరికా, బ్రిటన్ల సహాయంపై ఆధారపడడం అంటే, వారికి భారతదేశంలో స్థావరాలను ఇవ్వవలసిపుంటుంద"ని ప్రధాన మంత్రి నెహ్రూ వాషింగటన్‌పోస్టు విలేఖరికి ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పష్టపరచి చెప్పారు. ఇతరులు వచ్చి మనను కాపాడాలి అనే ధోరణిలో ఆలోచించడమే పొరపాటని, మనరక్షణశక్తిని మనమే పెంపొందించుకోవాలని ఆయన అన్నారు.

భారతదేశం, సోవియట్ యూనియన్ నుండి ఆర్థికసహాయం తెచ్చుకోవడం పెద్దఎత్తున జరుగుతూనే వుంటుందని ఆయన అన్నారు. మిలిటరీ సహాయం విషయంలేదు.

భారతదేశానికి, ఇతోధికంగా సహాయం అందచేయడంవలన రష్యా-చైనా విభేదాలు తగ్గిపోతాయా? భారతదేశానికి సైనికసహాయం చేయవద్దని చైనా తెచ్చే వత్తిడికి రష్యా లొంగిపోదని మీరు భావించుకున్నారా? అని ఆ విలేకరి ప్రశ్నించగా, అటువంటిదేమీ జరగదని శ్రీ నెహ్రూ సమాధానమిచ్చారు. అలా జరగకూడదనేది మీఆశాభావమా అని తిరిగిప్రశ్నించగా, నెహ్రూ నవ్వి వూరుకున్నారట.

చైనా మొట్టమొదట అణ్యస్త్రాలను చేర్చితే అందువలన కొందరు భయపడవచ్చు నంతేగాని, సైనికంగా పరిస్థితులలో పెద్ద మార్పులేమీరావని నెహ్రూ అన్నారు. అణ్యస్త్రాల అభివృద్ధికి చైనా కంటే భారతదేశానికి చుంచి అవకాశాలున్నాయనీ, అయినా, అణ్యస్త్రాలను ఉత్పత్తి చేయాలనే ఉద్దేశం భారతదేశానికి లేదనీ శ్రీ నెహ్రూ తెలియజేశారు.

రష్యా-చైనాలమధ్య ఏర్పడ్డవివాదం సాయుధ సంఘర్షణగా అభివృద్ధి కొనసాగుతుందని తా వనుకోనడంలేదని అంటూ, రెండు దేశాలమధ్య వున్న సైద్ధాంతాలు చాల ప్రధానమైనవనీ, అవి ఇప్పుడప్పుడే సర్దుకొనే అవకాశాలు కనబడడం లేదని నెహ్రూ అన్నారు.

చైనా భారత దేశంపై పెద్ద ఎత్తున దండయాత్ర చేయు సిద్ధపడితే వెంటనే తిప్పి కొట్టవలసి వుంటుంది; ఇందు నిమిత్తం విమాన దళాలను సిద్ధపరచడం లోకాలకే అభిప్రాయాన్ని నెహ్రూ వెలిబుచ్చారు.

సరిహద్దు వివాదంపై శ్రవణ తెలపేగడంలోనే అమెరికా సహాయం త్వరితంగా అందచేయబడిందని ఆయన అన్నారట. కాని, పెద్దఎత్తు సహాయం చేసే విషయంలో పర్యేలని చేసుపెట్టి కాలయాపన చేయడంపట్ల ఆయన విచారపడ్డారు.

హిందూస్తాన్ ఫ్యాక్టరీలో విమాన ఇంజన్ల తయారీ

విమాన ఇంజన్ల ఉత్పత్తికి సోవియట్ రష్యాతో ఒప్పందం జరిగిందని మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 4

బెంగుళూరు హిందూస్తాన్ విమాన ఫ్యాక్టరీ ప్రస్తుతం హెచ్ యఫ్. 24- యమ్. కి క్యు విమానాలకు పనికివచ్చే 703 రకంఇంజన్ల ఉత్పత్తిలో నిమగ్నమైవుందని రక్షణ ఉత్పత్తి మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు లోక్‌సభలో చెప్పారు.

మొదట కొద్ది ఇంజన్ల సరఫరాతో, ఆ తరువాత భారతదేశంలో హెచ్. యఫ్-24 యమ్. కి.క్యు. తరహా విమానాలకు పనికివచ్చే ఇంజన్లను భారతదేశంలో ఉత్పత్తి చేయడానికి సోవియట్ యూనియన్‌తో ప్రభుత్వం ఒప్పందం కూడా చేసుకుంది.

703 తరహా ఇంజను హిందూస్తాన్ ఫ్యాక్టరీలో తయారైంది. 1964 సంవత్సరాంతానికి రన్వేనుఇంజన్ల కావలసి వుందనీ, 1964లో వాటి ఉత్పత్తిని చేపట్టడం జరుగుతుందనీ ఆయన చెప్పారు.

కేరళలో రు. 4 కోట్ల 85 లక్షల మేరకు కొత్త పన్నులు

తిరువనంతపురం, మార్చి 4

కేరళలో రు 4 కోట్ల 85 లక్షల మేరకు కొత్తపన్నులను విధించే బడ్జెట్ ప్రతిపాదనలను ముఖ్యమంత్రి శ్రీ శంకర్ నేడు శాసనసభలో ప్రవేశపెట్టారు.

శాసనసభ - ప్రశ్నోత్తరాలు

కిన్నెరసాని ప్రాజెక్టు

హైదరాబాద్, మార్చి 4

కొత్తగూడెంలో ఏర్పరచబోయే ఎరువుల ఫ్యాక్టరీకి నీటి సరఫరా రేటును నిర్ణయించడంతోబాటు, కిన్నెరసాని ప్రాజెక్టు నిర్మాణంపై ప్రభుత్వంచేసే ఖర్చును కూడా ఆలోచించుకున్నదని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో అన్నారు.

అయితే, కిన్నెరసాని ప్రాజెక్టు, ఎరువులఫ్యాక్టరీ కోసం మాత్రమే ప్రత్యేకించి కట్టడంలేదని అక్కడ నిర్మించదలచుకున్న ఇతర ఫ్యాక్టరీలు, థర్మల్ స్టేషన్‌కూడా దృష్టిలో వున్నాయని ఆయన అన్నారు

ప్రారంభంలో దీనికి రెండు కోట్లు, ముగిసేసరికి అయిదుకోట్ల రూపాయల ఖర్చవుతాయి.

ఏజెన్సీ స్కూళ్ళను స్వాధీనం చేసుకొనే సమస్య

ఏజెన్సీ ప్రాంతంలో 437 ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనే ప్రతిపాదన లేమీ లేదని శ్రీ బాబూరావుకు విద్యామంత్రి సమాధానమిచ్చారు. వాటిని స్వాధీనం చేసుకోవడంలేదు కాబట్టి అసంతృప్తి సడలపబడుతున్నాయని అర్థం కాదు అనికూడా ఆయన అన్నారు.

స్కూళ్ళను జాతీయంచేసేవిధానంపై అనేక ప్రశ్నలు వేయబడ్డాయి. అన్ని ప్రాథమిక పాఠశాలలను జాతీయం చేయడమన్నది ప్రభుత్వ విధానం కాదని మంత్రి సమాధానమిచ్చారు.

నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రి

గత సంవత్సరం వానలవలన బాగా దెబ్బతిన్న నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రిని మరమ్మతు చేయించడం జరుగుతున్నదని శ్రీ యస్. వేమయ్య తీర్మానించారు.

ప్రశ్నకు సమాధానంగా ఆరోగ్యశాఖా మంత్రి తెలియజేశారు.

గోదావరినుంచి నీటి సరఫరా పథకం

గోదావరినుంచి నీటి సరఫరా పథకం ఏటాటికి పూర్తి అవుతుందో గట్టిగా చెప్పడానికి రాష్ట్ర) మునిసిపల్ వ్యవహారాల శాఖ మంత్రి విఠలయ్యగారు ఈ విషయమై ఆయన శ్రీ గంజి రామారావు ప్రశ్నకు సమాధానం ఇస్తూ, కేటాయించిన 13 లక్షల రూపాయల నుండి రూ 6 73 లక్షలుఖర్చయ్యాయని, కొంత పని జరిగిందని తెలియజేశారు.

యస్. యస్. యల్. సి. సర్టిఫికెట్లు

కొంతమంది యస్. ఎస్. యల్. సి విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడంలో సంవత్సరం పైగా జాప్యం జరుగుతున్నదాన్ని గురించి అసెంబ్లీలో వచ్చిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, ఇంతకన్నా త్వరగా పనులు జరగడం సాధ్

రేడియో

గురువారం, మార్చి 7
శక 1884, ఫాల్గుణ 16

విజయవాడ

357.1 మీ (840 కిలోసై.)

ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-45 భక్తి రంజని: త్యాగరాజ కీర్తనలు; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా; 7-15 జోలి విశేషం; 7-20 జేశభక్త గేయాలు; 7-30 అన్నమాచార్య సోదరులు; 8-00 ఆం. వా; 8-15 నాదస్వరం; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-30 రాష్ట్ర గానం; 11-40 మా॥ పాఠశాలలకు; 12-10 భారతదేశం - వైవాహికం; 12-30 కార్మికులకు; 1-00 ఎన్. సి. సి. భానుమతి; 1-30 సుబద్ధ సంగీత్; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వా; 6-20 గ్రామస్థుల కార్యక్రమం; 7-00 తె. వా; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 ప్రసంగం; 7-45 రాగం, తానం, పల్లవి; 8-40 వాద్యసంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 ఆంగ్లమున; 9-30 ఆంగ్లమున; 10-00 ఖయాల్; 10-30 ఆం. వా; 10-35 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - బి

69.42 మీ (8655 కిలోసై.)

ఉదయం: 6-30 హై. ఎ. వలె; 7-45 ప్రసార సమాప్తి.

49.03 మీ (6120 కిలోసై)

8-00 హై. ఎ. వలె; 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 11-40 హై. ఎ. వలె; 12-10 వీణ; 12-30 హై. ఎ. వలె; 1-00 పి. చెల్లప్ప; 1-30 హై. ఎ. వలె; 2-00 వాతావరణ సూచన, పి. చెల్లప్ప; 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై.)

సాయంత్రం: 6-0 హై. ఎ. వలె; 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-00 తె. వా; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 జరుగుతున్న సంఘటనలు (సమీక్ష); 7-45 హై. ఎ. వలె; 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211.8 మీ (1420 కిలోసై.)
60.98 మీ (4920 కిలోసై.)

ఉదయం: 6-45 మంగళ గానం; 7-00 తె. వా; 7-15 సంగీతమంజరి; 7-30 తెయిది తిరుప్పుగళ్; 8-00 ఆం. వా; 8-15 ప్రసార సమాప్తి.

49.30 మీ (7160 లోసై)

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు; 12-30 మ. ఎ. వలె; 1-00 కదంబం; 1-30 ఆం. వా; 1-40 గీతమంజరి; 1-50 తె. వా; 2-00 మధురగీతం; 2-10 మ. ఎ. వలె; 2-40 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 ఆంగ్లమున వార్తలు; 6-05 ప్రాంతీయ తెయిదిగళ్; 6-20 జాతీయోద్యమ సూచన, స్థానిక ప్రకటనలు (ఆంగ్లం); 6-30 కార్యక్రమ వివరణ (తమిళం); 6-35 బెజవాడ విజ్ఞాయక రావుదారు; 7-00 తె. వా; వాద్య సమ్మేళనం; 7-45 రాగం, తానం, పల్లవి; 8-30 శ్రోతల కోరిన పాటలు; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 ఆంగ్లమున; 9-30 ఆంగ్లమున; 10-00 మ. ఎ. వలె; 10-30 ఆం. వా; 10-35 ప్రసార సమాప్తి.

నారు అమ్మబడును

10 ఎకరములకు సరిపడు నీటి మిరప నారు, 5 ఎకరములకు సరిపడు కస్తూరి బంగారు, 5 ఎకరములకు సరిపడు నాగపూర్ నారుమళ్ళగానాలు అమ్మకమునకు సిద్ధముగా వున్నది. కావలసినవారు

చెరుకునిడి సత్యనారాయణ,
కానూరు, విజయవాడ తాలూకా.

టెండరు నోటీసు

దొండపాడు - (Rs) పంచాయితీ యేరియాలో రైట్లు వెలిగించుటకు గాను సదరు పంచాయితీ ప్రసిడెంటుగారిచే ది 25-8-68 తేదీ సాయంకాలము 4 గంటల వరకు సీలుచేసిన టెండర్లు తీసుకోబడును. వివరములు ఆఫీసునుండి పొందవచ్చును.

ప్రెసిడెంటు, గ్రామ పంచాయితీ,
దొండపాడు (Rs), నెల్లూరు జిల్లా.

టెండరు నోటీసు

పెదఓగిరాల పంచాయితీ, గన్నవరం తా॥

గన్నవరం తాలూకా పెద ఓగిరాల గ్రామపంచాయితీ తాలూకు యీ క్రింది పనులకు గాను సీలుచేసిన టెండర్లు ది 12-8-1963 వ తేదీ సాయంత్రం గం. 4-00 వరకు పంచాయితీ ప్రెసిడెంటుగారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచేగాని తీసుకొనబడును. షూటికి రు 5/-ల చొప్పున ధరావతు చెల్లించి టెండర్ల దాఖలు చేసుకొనవలయును. ఇతర వివరములు ఆఫీసు పని వేళలలో తెలుసుకొనవచ్చును.

1. హరిజనులకు స్వకానాదొడ్డి గోడల నిర్మాణం. రు 2000/-
2. గంగడగుంటచెర్వుకు కాతిరిటర్ మెంటు. రు 5000/-

గుంటక పేరిరెడ్డి, ప్రెసిడెంటు
2-8-1963.

పద్మిని పిక్చర్సు
పెంపుడు కూతురు
నిర్మాత-దర్శకుడు: బి.ఆర్.పంతులు. విజయతే!

"రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటే ప్రధానం"

ప్రయివేట్ రంగమా, లేక ప్రభుత్వ రంగమా అనే సమస్య అప్రధానమని శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, మార్చి 6

రాష్ట్రంలో ప్రయివేటు యాజమాన్యం క్రిందగాని, లేదా ప్రభుత్వ రంగంలోనైనా సరే ఏదైనా పరిశ్రమ స్థాపించబడితే, అదే తనకు పదివేలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు ప్రదేశ శాసనసభలో చెప్పారు. అది ప్రయివేటు రంగమా? లేక ప్రభుత్వ రంగమా అన్న సమస్యతో తనకంతగా పట్టింపు లేదనికూడా ఆయన అన్నారు.

పరిశ్రమల ఏర్పాటుపై నేడు రాష్ట్ర శాసనసభలో వచ్చిన ప్రశ్నలకు జవాబు చెబుతూ ఆయన ఈ విషయం చెప్పారు.

కేంద్ర ప్రభుత్వానికి కూడా ఈ సమస్యపై నిర్దిష్టమైన విధానంలేదని, ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో దుక్కి ఇనుము ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడానికి ఒక ప్రయివేటు సంస్థకు లైసెన్సు మంజూరు చేయడమే ఇందుకు నిదర్శనమని ముఖ్యమంత్రి చెప్పారన్నారు.

(ప్రయివేటురంగంలో కూడా దుక్కి ఇనుము ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయడానికి అనువుగా ప్రభుత్వం తనలోగడ విధానాన్ని సవరించుకొన్నదని ఇటీవల కొద్దిరోజుల క్రితం ఆర్థికమంత్రి వెల్లడించిన సమాచారాన్ని ముఖ్యమంత్రి చెప్పిన విషయం ఖండిస్తోంది.)

ఆంధ్రప్రదేశ్‌లో ఏదైనా పరిశ్రమను స్థాపించదలచినట్లయితే, అందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయం అందించగలదని తాను కేంద్ర ప్రభుత్వ రక్షణ మంత్రికి వ్రాసినట్లుగా ఆయన కొన్ని అనుబంధ ప్రశ్నలకు జవాబిచ్చారు.

ప్రయివేటు రంగంలో పరిశ్రమల ఏర్పాటు జరుగుటంలో జాగరూకుత్వమున్నదని ఆయన అంగీకరించారు.

అలాంటి సందర్భాలలో ఒక గడువు నిర్ణయించి, ఆ గడువులోగా ఏదైనా పరిశ్రమ ఏర్పాటు చేయబడక పోయినట్లయితే, ఆ సంస్థకిచ్చిన లైసెన్సును ఎందుకు రద్దు చేయకూడదని శ్రీ పంతా సత్యనారాయణ (కమ్యూనిస్టు) ప్రశ్నించగా, ప్రభుత్వం ఇప్పుడనుసరిస్తున్న విధానం అదేనని ముఖ్యమంత్రి జవాబు చెప్పారు.

ప్రయివేటు పారిశ్రామిక సంస్థలకు పరిశ్రమల ఏర్పాటు విషయంలో అవసరమైన సహాయం చేస్తుందా అన్న ప్రశ్నకు ఆయన జవాబు చెబుతూ, నీరు, విద్యుచ్ఛక్తి, స్థలం మొదలయిన సౌకర్యాల విషయాలలో రాష్ట్ర ప్రభుత్వం సహాయం చేస్తుందని, మిగతా సహాయం అంతా కేంద్ర ప్రభుత్వం చేయాల్సిందేనని చెప్పారు.

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధి విషయంలో ప్రాంతీయ తారతమ్యం ఎక్కువగా ఉంటున్నదని, దీన్ని నివారించడానికి అవసరమైనన్ని పరిశ్రమలను కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్‌కు కేటాయించటం లేదని తాను కేంద్ర ప్రభుత్వానికి పదే పదే తెలియజేస్తున్నానని ముఖ్యమంత్రి మరో ప్రశ్నకు జవాబు చెప్పారు.

రాష్ట్రంలో లైసెన్సులు మంజూరు చేయబడ్డ 19 పందిదార ఫ్యాక్టరీలలో ప్రస్తుతం 18 ఫ్యాక్టరీలు పనిచేస్తున్నాయని ఆయన మరొక ప్రశ్నకు జవాబిచ్చారు. తుంగభద్ర ప్రాంతంలో పందిదార ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉన్నట్టు తనకు తెలియదని చెప్పారు.

రాష్ట్రంలో పందిదార ఉత్పత్తి పెరుగుతున్నదేగాని తగ్గటం లేదని ఆయన అన్నారు. రెండు సహకార పందిదార ఫ్యాక్టరీలు స్థాపించడానికి గాను లైసెన్సులు మంజూరు చేయాలని రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని అయితే కేంద్రప్రభుత్వం లైసెన్సులు మంజూరు చేయజేమోనని తనకు అందోళనగా ఉన్నదని శ్రీ పంతా సత్యనారాయణ చెప్పారు. అందుకు కారణమేమిటని శ్రీ పిల్లలమర్రి ప్రశ్నించగా, పందిదార మార్కెటులో మాంద్యం ఏర్పడ్డ మే బహుశా అందుకు కారణమై యుండవచ్చునని ఆయన సమాధానం చెప్పారు.

శ్రీ జి. వి. వెంకన్న (కా. ప్ర. సం.) ప్రశ్నకు జవాబు చెబుతూ, లెల్లంధర పెరగడంవల్లా, పందిదార ఫ్యాక్టరీలకు అవసరమైనంత చెరకు లభ్యం కానందువల్ల పందిదార ధర పెరిగిందని ఆయన చెప్పారు.

అనివార్యమైన కారణాలుంటే తప్ప, ఇతరత్రా ఒకటోట స్థాపించబడ్డ ఫ్యాక్టరీలను మరో ప్రదేశానికి మార్చరాదన్న శ్రీ నుండే పిచయ్యా (కా. ప్ర. సం.) సూచనతో ముఖ్యమంత్రి ఏకీభవించారు.

సిరియాలో తిరుగుబాటు వార్తల ఖండన

డమాస్కస్, మార్చి 4

సిరియా దక్షిణ సరిహద్దున సైనిక తిరుగుబాటు జరిగిందని, కైరోనుండి ప్రచారమైన వార్త నిరాధారమని సాధికారికంగా సిరియా సైనికాధికారి ఒకరు కేడిక్కడ ఖండించారు.

సిరియా సైన్యం సమైక్యంగా వుందనీ, దేశంలో శాంతి భద్రతలు సుస్థిరంగా నెలకొని వున్నాయనీ ఆయన అన్నారు.

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, మార్చి 5

విజయవాడ రీజినల్ అసిస్టెంట్ మార్కెటింగ్ ఆఫీసర్ నేడు అందజేసిన ఉత్పత్తిదారుల నుండి కొనుగోలుచేయుటకు ధరలు. (ఒక క్వింటాల్) 100 కిలోగ్రాములు, లేక 220½ పౌనులు.

ధాన్యం

బంబ్లు విజయవాడ	రు.	82-38
„ కాకినాడ	42-48	84-21
అక్కుర్సు: విజయవాడ		80-67
„ తాడేపల్లిగూడెం		29-61
„ కాకినాడ	36-84	80-27
„ ఆముదాలవలస		80-33
సన్నకర్రలు కాటుకలు:		
తాడేపల్లిగూడెం		82-89
పన్నాలు: ఆముదాలవలస		31-33
మొలకలు: నెల్లూరు		85-50

మిల్లు బియ్యం

సంబ్లు: విజయవాడ	రు.	54-00
సన్నాలు: ఆముదాలవలస		53-40
అక్కుర్సు: విజయవాడ		50-00
„ తాడేపల్లిగూడెం		47-80
„ కాకినాడ	56-26	46-54
„ ఆముదాలవలస		50-00
సన్నకర్రలు కాటుకలు:		
„ తాడేపల్లిగూడెం		54-05
సంబ్లు కాకినాడ		68-82
„ చిత్తూరు		61-91
మొలకలు: నెల్లూరు		56-00

పెరుగన్నం

కాయలు విజయవాడ	రు.	59-00
„ నంద్యాల		58-13
„ ఆదోని		56-75
„ విజయనగరం		53-49
పప్పు విజయవాడ		81-00
„ నంద్యాల		76-50
„ ఆదోని		77-00
„ విజయనగరం		80-00
నూనె విజయవాడ		163-00
„ నంద్యాల		156-00
„ ఆదోని		15[illegible]-70
„ విజయనగరం		164-44

అపరాలు

కందులు: విజయవాడ	రు.	88-00
„ గుంటూరు		89-00
„ ఆముదాలవలస		40-83
పెసలు: విజయవాడ		58-00
„ గుంటూరు		60-00
„ ఆముదాలవలస		59-08
పెసలు: విజయవాడ		40-00
„ గుంటూరు నల్లని		42-00
„ ఆముదాలవలస		46-51
శనగలు: విజయవాడ		48-91

బొప్పాలు

అనంతపురం తెల్లని		82-00
నంద్యాల పచ్చని		84-00

బెల్లం

మొదటిరకం, అనకాపల్లి	రు.	53-70
మూడవరకం, అనకాపల్లి		47-80
మొదటిరకం, చిత్తూరు		62-66
మూడవరకం „		52-00

జీడిపప్పు

పేటపొలం:

అమెరికన్‌రకం	రు.	463-64
„ దేశవాళి		418-18
„ బద్దలు		868-64
„ ముక్కలు		295-45

మిర్చి

దేశవాళి గుంటూరు	రు.	200-00
జి. రెండవ రకం గుంటూరు		180-00
దర్శ జి. రకం „		200-00

వెయ్యి పల్లాడు దేశవాళి

గుంటూరులో	510-00	520-00

కొబ్బరికాయలు

వెయ్యింటికి ధరలు

	కొత్తవి:	పాతవి
విజయవాడ:	రు. 210-00	245-00
పాలకొల్లు:	175-00	280-00
రాజమండ్రి:	220-00	275-00

పసుపు

దుగ్గిరాలలో: కొమ్ములు	రు	141-50
కాన్పాయి	రు	160-00
కడపలో: కొమ్ములు	రు	129-00
దుంపలు		100-00

జనపనార

విజయనగరం మొదటిరకం		62-96
రెండవరకం		56-27
మూడవరకం		52-27
ఆముదాలవలసలో మొదటిరకం		—
రెండవరకం		56-00
మూడవరకం		49-65

కొత్త బడ్జెట్టు ఫలితంగా ధరల పెరుగుదల

ప్లానింగు కమిషన్‌చే పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 4

కొత్త బడ్జెటు ప్రతిపాదనల ఫలితంగా వాడకపు వస్తువుల ధరలు విపరీతంగా పెరగకుండా సమర్థవంతమైన చర్యలు తీసుకోవలసిన విషయం ప్లానింగు కమిషన్ ఆలోచిస్తున్నది.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ధరల ఉపసంఘంలో, ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా పైవిషయాన్ని వెల్లడించారు. రాజధాని నగరంలో కొత్తబడ్జెటు ప్రతిపాదనల ఫలితంగా ధరల పెరుగుదల ధోరణి ఎలావుందో, అధికార వర్గాలద్వారా ప్లానింగు కమిషనుకు సమాచారం కొద్దిరోజుల్లో అందుతుందని ఆయన చెప్పినట్లు తెలుస్తోంది.

ఆర్థికమంత్రి ఉద్దేశించిన మేరకు మించి వస్తువులు వాడకందారుల వద్దనుండి ఎక్కువ ధరలను వసూలు చేయకుండా చేసేటందుకు, ఈ సమాచారాన్ని అదుపుపరచే పాలక బృందానికి అందచేస్తారు.

పన్నుల ప్రతిపాదనలు ఉద్దేశించిన దానికన్నా, వస్తువులు గుడుల వద్దనుండి ఎక్కువ వసూలుచేసే ధోరణి ఉందని భావిస్తున్నారు. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఒక్కటే చాలదనుకుంటున్నారు.

ధరలను అదుపులో పెట్టే ప్రధాన బాధ్యత ప్రధానంగా పరిపాలనా యంత్రాంగానిదే అయినా, ప్లానింగు కమిషనుకూడా కొన్ని చర్యలనుగురించి పరిశీలిస్తోందని ఆయన చెప్పారు.

వస్తువులూ, దళారీలూ, దోపిడీ చేయకుండా అరికట్టేందుకు వినియోగదార్లను సమీకరించడానికి ఇప్పటి నుంచి అవసరమని శ్రీ నందా చెప్పినట్లు తెలుస్తోంది.

ఉత్పత్తిదారుల ధరలూ, కొనుగోలుదారు ధరలూ తమ్య చాలపెద్ద వ్యత్యాసమున్నదని ఈ సంఘం భావించింది. గొనుగోలుదారుల ప్రయోజనాలకు భంగం కలుగకుండా, ఉత్పత్తిదారులకు మెరుగైన ధర గిట్టేలా చూడాల్సివుందని కూడా ఈ సంఘం భావించింది.

ఒరిస్సా ప్రభుత్వం మణుగుకు రు 17 చొప్పున విద్యుత్ సేకరించినా, రు 85/ లకు అమ్ముతున్నదని కొంతమంది సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని ఆహార మంత్రిత్వశాఖ దర్యాప్తు చేయాలన్నారు.

కొత్తనిర్బంధ పొదుపు కార్యక్రమం పనితీరునుగురించి కూడా ఈ సంఘం పరిశీలించింది. రైతులు తమ భూమి పన్నులు సగభాగాన్ని నిర్బంధ పొదుపుపథకంలో చెల్లిస్తారని భావించారు. పథకం గురించి సవివరమైన పరిశీలన కావించాలనుకున్నారు.

ఈ పథకం, అధికంగా పండించాలనే ఉత్సాహాన్ని దెబ్బతీస్తుందని కొంతమంది భావిస్తున్నారు.

లోక్‌సభ సభ్యత్వానికి ధేబర్ రాజీనామా?

న్యూఢిల్లీ, మార్చి 8

యు యస్. ధేబర్ తన లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వడానికి ప్రధాని నెహ్రూ అనుమతి కోరినట్లు తెలుస్తున్నది.

ఆయనను భూమి, గ్రామీణ పరిశ్రమల కమీషన్ అధ్యక్షులుగా ఉండవలసిందిగా ప్రభుత్వం కోరినట్లు తెలుస్తున్నది. అందుకు ఆయన తన లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా యివ్వాల్సివుంది.

ప్రస్తుత అధ్యక్షులు కైలాసంతలాల్ మెహతా తన పదవినుండి విరమించుకోదలచారు. గ్రామీణ పథకాల అభివృద్ధికి ధేబర్ చేసిన కృషిదృష్ట్యానూ, ఆయనకుగల గాంధేయ దృక్పథం దృష్ట్యానూ ఆయనను ఈరోజు అధ్యక్షులుగా ఉండవలసిందిగా ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తున్నది.

రక్షణనిధి విరాళాల సేకరణలో నిర్బంధం

విచారణ జరిపించడానికి ఆర్థికమంత్రి నిరాకరణ: శాసనసభలో వాగ్వాదం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 6

రాష్ట్ర శాసనసభలో బడ్జెట్ పై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, రక్షణనిధి విరాళాల వసూళ్ళలో నిర్బంధాల గురించి సభ్యులు చెప్పిన ఘటనలను నిరాకరించారు. ఈ వుదంతాలకు ప్రాముఖ్యత నివ్వరాదనీ, అలా చేయడమంటే ఆంధ్ర ప్రజలను అవమానించినట్లవుతుందనీ ఆయన సమర్థించుకున్నారు.

(ఆర్థికమంత్రి సమాధానంలో కొంత భాగాన్ని నిన్నటి ఇచ్చాటు మిగతాది నేడు చేస్తున్నాము. —సం.)

చిలకలూరిపేట వుదంతాన్ని ప్రస్తావించి, పొట్టి సుబ్బారావు అనే అతణ్ని అరెస్టు చేయడం జరగలేదనీ, అయితే స్వయంగా ఒక బంగారపు వుంగరాన్ని ముఖ్యమంత్రి వుపన్యసించిన బహిరంగ సభలో రక్షణ నిధికి సమర్పించాడనీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

నకిరేకల్ గ్రామంలో రక్షణ నిధి వసూలు సందర్భంలో అరెస్టు లేమీ జరగలేదని, శ్రీ లచ్చన్న గారు చెప్పిన శ్రీకాకుళం జిల్లాలోని ఒక గ్రామానికి సంబంధించిన ఘటననుకూడా మంత్రి నిరాకరించారు. ఆ గ్రామంలో 80 రూపాయల మాత్రమే విరాళం వసూలయిందని, శ్రీరాములు అనే అతణ్ని అరెస్టు చేశారనడం సరికాదని అన్నారు.

శ్రీ గొడు లచ్చన్న: విచారణ జరిపిస్తే ఈ విషయం రుజువు పరచగలను.

స్పీకర్: ఈ ఘటనను గౌరవ సభ్యుడు స్వయంగా చూచివుంటే, మంత్రి విచారణకు అంగీకరించి వుండేవారనుకుంటాను.

శ్రీ లచ్చన్న: నాకు సమాచారం అందించిన వారిపై నేను ఆధారపడి చెప్పుతున్నాను. మంత్రిగారు కూడా ఒక అధికారి నివేదికపై ఆధారపడి సమాధానం చెబుతున్నారు. ఇందులో ఏది సత్యం, ఏది యేది అసత్యం?

ఈ ఘటనపై విచారణ జరిపించకపోవడానికి అవకాశం లేదని మంత్రి మరో మారు నిరాకరించారు.

ఈ వాగ్వాదం మధ్యలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వి. శ్రీనివాస్ కోక్కంటిపాటి యిలా అన్నారు.

"ప్రజలు వుత్సాహంగా, స్వచ్ఛందంగా రక్షణ నిధికి విరాళాలిచ్చిన వుదంతాలను మేము పేర్కొన్నాము. ప్రజల వుత్సాహం అలాగే కొనసాగాలనీ కోరుకుంటున్నాం. అయితే, అందుకు భిన్నంగా జరిగిన కొన్ని ఘటనలను పేర్కొని, ప్రత్యేకంగా వాటిపై విచారణ జరగాలని కోరుతున్నాం."

శ్రీ బ్రహ్మానందరెడ్డి మరో మారు యిందుకు గట్టిగా నిరాకరించారు.

అంతకుముందు బడ్జెట్ పై జరిగిన చర్చ సందర్భంలో సభ్యులు ప్రస్తావించిన విషయాలకు సమాధానంగా మంత్రి యిలా చెప్పారు:

"మన రాష్ట్రంలోని నాగార్జునసాగర్ నిర్మాణానికి కేంద్రం 25 కోట్ల రూపాయలు అప్పుగా యిచ్చింది. ఆ మొత్తంపైన మనపై వడ్డీ కాలక్రమేణ పెరిగి పెరిగి పెరుగుతుంటుంది. కేంద్రం యీ డబ్బును మరో విధేశీ కాల్పొరేషన్‌నుండి అప్పుగా పుచ్చుకొన్నది. అందుకు వడ్డీ ఒకటికాలం మాత్రమే.

"రాష్ట్ర ప్రభుత్వం కచే, రెండేండ్ల లోనూ ప్రణాళికపై 75 కోట్ల రూపాయలు ఖర్చు చేయలేదేమోనని సభ్యులు అనుమానించ వలసరాలేదు. కేంద్రం కోటలు పెట్టుకొన్నందువల్ల తప్ప, లేకపోతే యీ సంవత్సరం లో 65 కోట్ల రూపాయలు వ్యయం చేయగలం.

"హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తన ప్రస్తుత ఆదాయాన్ని రెండు కోట్ల రూపాయల నుండి, కనీసం మూడున్నర కోట్లకు పెంపుచేసుకోవడం అవసరం.

"కోర్టులను సక్రమంగా వుంచడం కోసం సంవత్సరం మరో 65 లక్షల రూపాయలు అవసరంగా కేటాయించాం.

"మా ప్రభుత్వం ఎలాంటి అప్పులు లేకుండా ఈ పనులన్నీ చేయగలదని నమ్మకం కలిగిస్తున్నాం."

ఆర్థికమంత్రి సమాధానంలో కొంత భాగాన్ని నిన్నటి ఇచ్చాటు మిగతాది నేడు చేస్తున్నాము. —సం.)

బడ్జెట్ ప్రతిపాదనలపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, రక్షణనిధి విరాళాల వసూళ్ళలో నిర్బంధాల గురించి సభ్యులు చెప్పిన ఘటనలను నిరాకరించారు. ఈ వుదంతాలకు ప్రాముఖ్యత నివ్వరాదనీ, అలా చేయడమంటే ఆంధ్ర ప్రజలను అవమానించినట్లవుతుందనీ ఆయన సమర్థించుకున్నారు.

(ఆర్థికమంత్రి సమాధానంలో కొంత భాగాన్ని నిన్నటి ఇచ్చాటు మిగతాది నేడు చేస్తున్నాము. —సం.)

చిలకలూరిపేట వుదంతాన్ని ప్రస్తావించి, పొట్టి సుబ్బారావు అనే అతణ్ని అరెస్టు చేయడం జరగలేదనీ, అయితే స్వయంగా ఒక బంగారపు వుంగరాన్ని ముఖ్యమంత్రి వుపన్యసించిన బహిరంగ సభలో రక్షణ నిధికి సమర్పించాడనీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

నకిరేకల్ గ్రామంలో రక్షణ నిధి వసూలు సందర్భంలో అరెస్టు లేమీ జరగలేదని, శ్రీ లచ్చన్న గారు చెప్పిన శ్రీకాకుళం జిల్లాలోని ఒక గ్రామానికి సంబంధించిన ఘటననుకూడా మంత్రి నిరాకరించారు. ఆ గ్రామంలో 80 రూపాయల మాత్రమే విరాళం వసూలయిందని, శ్రీరాములు అనే అతణ్ని అరెస్టు చేశారనడం సరికాదని అన్నారు.

శ్రీ గొడు లచ్చన్న: విచారణ జరిపిస్తే ఈ విషయం రుజువు పరచగలను.

స్పీకర్: ఈ ఘటనను గౌరవ సభ్యుడు స్వయంగా చూచివుంటే, మంత్రి విచారణకు అంగీకరించి వుండేవారనుకుంటాను.

శ్రీ లచ్చన్న: నాకు సమాచారం అందించిన వారిపై నేను ఆధారపడి చెప్పుతున్నాను. మంత్రిగారు కూడా ఒక అధికారి నివేదికపై ఆధారపడి సమాధానం చెబుతున్నారు. ఇందులో ఏది సత్యం, ఏది యేది అసత్యం?

ఈ ఘటనపై విచారణ జరిపించకపోవడానికి అవకాశం లేదని మంత్రి మరో మారు నిరాకరించారు.

ఈ వాగ్వాదం మధ్యలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వి. శ్రీనివాస్ కోక్కంటిపాటి యిలా అన్నారు.

"ప్రజలు వుత్సాహంగా, స్వచ్ఛందంగా రక్షణ నిధికి విరాళాలిచ్చిన వుదంతాలను మేము పేర్కొన్నాము. ప్రజల వుత్సాహం అలాగే కొనసాగాలనీ కోరుకుంటున్నాం. అయితే, అందుకు భిన్నంగా జరిగిన కొన్ని ఘటనలను పేర్కొని, ప్రత్యేకంగా వాటిపై విచారణ జరగాలని కోరుతున్నాం."

శ్రీ బ్రహ్మానందరెడ్డి మరో మారు యిందుకు గట్టిగా నిరాకరించారు.

అంతకుముందు బడ్జెట్ పై జరిగిన చర్చ సందర్భంలో సభ్యులు ప్రస్తావించిన విషయాలకు సమాధానంగా మంత్రి యిలా చెప్పారు:

"మన రాష్ట్రంలోని నాగార్జునసాగర్ నిర్మాణానికి కేంద్రం 25 కోట్ల రూపాయలు అప్పుగా యిచ్చింది. ఆ మొత్తంపైన మనపై వడ్డీ కాలక్రమేణ పెరిగి పెరుగుతుంటుంది. కేంద్రం యీ డబ్బును మరో విదేశీ కాల్పొరేషన్‌నుండి అప్పుగా పుచ్చుకొన్నది. అందుకు వడ్డీ ఒకటికాలం మాత్రమే.

"రాష్ట్ర ప్రభుత్వం కచే, రెండేండ్ల లోనూ ప్రణాళికపై 75 కోట్ల రూపాయలు ఖర్చు చేయలేదేమోనని సభ్యులు అనుమానించ వలసరాలేదు. కేంద్రం కోటలు పెట్టుకొన్నందువల్ల తప్ప, లేకపోతే యీ సంవత్సరం లో 65 కోట్ల

స్త్రీల యన్.సి.సి ఆఫీసర్ల కాలేజీ

గ్వాలియర్‌లో స్థాపనకునిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 8

మహిళా యన్. సి. సి. ఆఫీసర్లకు శిక్షణ యివ్వడానికి గ్వాలియర్‌లో ఒక కాలేజీని నెలకొల్పుతామని లోక్‌సభలో నేడు రక్షణమంత్రి శ్రీ చవాన్ తెలియజేశారు.

ఈ కాలేజీలో 125 మందికి సర్వింగ్, స్విమ్మింగ్, డ్రిల్లు, సాంఘిక సేవ మొదలైనవాటిలో ప్రత్యేకమైన శిక్షణ యిస్తారు.

యింపాం.

శ్రీ పంతా సత్యనారాయణ (కమ్యూనిస్టు): "కేటాయింపులలో కూడా నిధుల దుబారా జరగకుండా చూడటం కూడా ముఖ్యం."

శ్రీ బ్రహ్మానందరెడ్డి, సభ్యుని సూచనను ఆమోదించారు.

విజయవాడలో నివేశన స్థలం, బిల్డింగులు అమ్మకం

విజయవాడ, గవర్నరుపేటలోని, బిసెంటురోడ్డుమీద 2 రోడ్లు కూడలిలో వున్న Three Phase Current కలిగి, ఇండస్ట్రియల్ ఏరియాగా త్వరలోనే అనుమతి యివ్వబడుతున్న వ్యాపార పరిశ్రమకు అనుకూలమైన, చాలా ప్రాముఖ్యమగల, సుమారు 880 చ. గ. స్థలమున్నూ, అందులో సుమారు 500 చ. గ. పక్కా డాబా కట్టడములుగల కొట్లతోను యున్న యావత్తు ఆస్తి భాగములుగాగాని, మొత్తముగాగాని విక్రయమునకు సిద్ధముగాయున్నది. ఇవుడు నెలకు సుమారు రు. 750/- ల వరకు అద్దెలు వచ్చుచున్నవి. స్వల్ప మార్పులతో ఇంకా చాలా అధికమైన అద్దెలు రాగల అవకాశములు యున్నవి. కావలసినవారు మాత్రమే ఈ దిగువ అడ్రసు వారిని విచారించి వివరములు తెలుసుకొనవచ్చును.

(ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.) శ్రీ వెంకటరావు,
ఉప్పులూరివారి బిల్డింగ్స్, బిసెంట్‌రోడ్, విజయవాడ-4.

నూలు వస్త్రముల పరిశ్రమ

యంత్ర సామగ్రి కొరకు .... లేక
సాంకేతిక సమస్యలు తెలుసు కొనుటకు.... లేక
ఆర్థికమైన సమస్యలు .... మొదలైనవాటికి
దిగువ వారిని సం. పదించండి:

ది కాటన్ టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్,
పో. బా. నెం. 172, మాల్‌మిల్ రోడ్. కోయంబత్తూరు-1
ఫోను: 2851 (Round the Clock) గ్రామ్స్: 'Dorai (TP 2851)'

బర్కీ

10